ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

అక్టోబర్ 29, 2006



రీళ్ళు లేని సినిమా

హ్యాపీ బర్త్‌డే

(29.10.2006 నుండి
4.11.2006 వరకు)

(29.10.2006 నుండి
4.11.2006 వరకు)

ఎన్. సుష్మ
5సం॥, అక్టోబర్-30
భాగ్యరేఖ-నర్సింలుగౌడ్
ధన్‌వాడ-మ॥నగర్

బి. తేజ
1సం॥, అక్టోబర్-29
సంతోష-సంజీవ
ధర్మన్నగూడ-రంగారెడ్డి

వెంకట వర్ధన్
1సం॥, అక్టోబర్-30
కళావతి-వెంకటనారాయణ
ఆదిలాబాద్

ఎస్. వినయ్‌కుమార్
1సం॥, అక్టోబర్-30
స్వప్న-రాములు
తాళ్లపల్లి-షాబాద్

సి.హెచ్. దాక్షాయణి
అక్టోబర్-30
కృష్ణవేణి-ఉమామహేశ్వరరావు
కురుపాం-విజయనగరం

బి. మణికంఠ
5సం॥, అక్టోబర్-2001
పుష్ప-నర్సయ్య
తాటిపాముల-నల్లగొండ

ఎం.డి. ఫైజాన్‌అలి
6సం॥, అక్టోబర్-31
జరీనాబేగం-రంజాన్‌అలి
మహబూబాబాద్-వరంగల్

ఎ. ఐశ్వర్య
5సం॥, అక్టోబర్-31
శశికళ-రాంసుందర్
చైతన్యపురి-హైదరాబాద్

కె. అక్షయ్
10సం॥, అక్టోబర్-30
ధనలక్ష్మి-విజయ్‌బాబు
హైదరాబాద్

ఎన్. దేవి
5సం॥, అక్టోబర్-2001
ఎర్రక్క-సత్యనారాయణ
మంచిర్యాల-ఆదిలాబాద్

ప్రియాంక
2సం॥, అక్టోబర్-2004
ఈశ్వరి-పవన్‌కుమార్
విజయవాడ

సిహెచ్. హేమంత్‌కుమార్
1సం॥, అక్టోబర్-2005
వరలక్ష్మి-నారాయణ
కొండగూడెం -విజయనగరం

సౌదేవకి
2సం॥, అక్టోబర్-2004
దుర్గ-చిన్ననూతరాజు
కాకినాడ

ఎం. శ్రీకర్
8సం॥, అక్టోబర్-1998
ప్రతిమ-సతీష్‌చంద్ర

ఎన్. మనోజ్‌కుమార్
పావని-నరేందర్
పద్మారావునగర్
హైదరాబాద్

బి. ఉషశ్రీ
1సం॥, అక్టోబర్-2005
శ్రీలక్ష్మి-ప్రసాద్
గొబ్బూరు-విశాఖ

సిహెచ్. శృతి
5సం॥, అక్టోబర్-2001
సింహాచలం
పాడేరు-విశాఖ

ఆనంద్
అక్టోబర్-30
భవాని-ఉపేందర్
కొత్తగూడెం-ఖమ్మం

సంగీత భవాని
1సం॥, అక్టోబర్-30
శారద-రామకృష్ణ
రావినూతల-ఖమ్మం

మేఘన ఉదయ్
8సం॥, అక్టోబర్-29
ప్రమీలాకుమారి-ఉదయభాస్కర్
ఏలూరు

డి. విశేష్‌ఉదయ్
8సం॥, అక్టోబర్-29
ప్రమీలాకుమారి-ఉదయభాస్కర్
ఏలూరు

ఎం. విజయలక్ష్మి
సరిత-సూర్యం
గణేష్‌నగర్-కరీంనగర్

వర్షిత
రేణుక-శంకర్
శెట్టిపల్లె-తిరుపతి

ఈ సంచికలో...

టపా	...	2
సెన్సూ కామన్ సెన్సు	...	4
సలహాలు	...	5
ఇంటి సంగతులు	...	6
సినిమా కబుర్లు	...	10
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14

ఇంకా...



ఇలా వుందామా... 7

శ్రమ ... శ్రామికులు

సీరియల్ 8

తెలుగుగడ్డ



కథ 18

మారని గోదావరి

అవీ...ఇవీ	...	20
మనసా... తెలుసా	...	22
క్యాంపస్ ఛాట్	...	23
కొత్త పుస్తకాలు	...	24

ప్రతిఒక్కరూ పోరాడాల్సివుంది

మన అతిథి గురించి...

పేరు	:	చందనా చక్రవర్తి
పుట్టింది	:	**1.7.1961**
చదువు	:	బి.ఎస్సీ.
వృత్తి	:	కన్సల్టెంట్, రచయిత్రి, సోషల్ ఏక్టివిస్ట్, ప్రస్తుతం నేషనల్ నాలెడ్జ్ కమిషన్‌లో పనిచేస్తున్నారు, నటి (ఆనంద్ చిత్రంలో అత్త పాత్ర) ఆదర్శం: అనేకమంది వ్యక్తులు
నచ్చిన పుస్తకాలు	:	1. గాన్ విత్ ది విండ్, 2. బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ ఎవ్రిథింగ్, 3. గన్స్, జర్మ్స్, అండ్ స్టీల్
నమ్మే సిద్ధాంతం	:	నువ్వు ఒంటరిగా వున్నా సరే, నీకు సరైనది అన్పించిందేదో చెయ్యి. ఫలితంగురించి బాధపడకు.

మనదేశం ఇవాళ నాలుగురోడ్ల కూడలిలో వుంది. ఒకపక్క యావత్ ప్రపంచం మనదేశ అభివృద్ధిని ఆకాంక్షిస్తోంటే మనమేమో అంతులేని సమస్యలవలయంలో వున్నాం. ధనవంతులు మరింత ధనవంతులు అవుతుండగా పేదలు ఇంకాఇంకా నిరుపేదలౌతున్నారు. వీళ్ళు ఉన్నవాళ్ళు, వీళ్ళు లేనివాళ్ళు అని స్పష్టంగా నిర్దేశించలేంగానీ మొత్తానికి మనదేశం వృద్ధిచెందాల్సిన, సమానత్వం రావాల్సిన అవసరం ఎంతైనా వుంది. అత్యంత ప్రాచీన నాగరికత గల మనం ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో కూడా ముందంజలో వుండేందుకు ప్రయత్నించాలి. మనదేశ జనాభా గణనీయంగా పెరుగుతోందని మనకు తెలుసు. దానివల్ల విద్య, ఉద్యోగం, నీరు, ఆరోగ్యం లాంటి జటిల సమస్యలెన్నో ఉత్పన్నమౌతాయి. వీటిగురించి ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా, సమిష్టిగా పోరాడాల్సివుంది. అప్పుడే భారతదేశం పురోభివృద్ధి సాధించి అభివృద్ధిపథంలో నడుస్తుంది.

Chandana Chakrabarti



పరిశుభ్రత ముఖ్యం

గున్యా పోలే డెంగ్యూ వచ్చె ధాం ధాం ధాం... జనం గుండెలో పేలుతోంది ఇక మస్కిటో బాంబ్. పల్లె నుండి ఢిల్లీ వరకు యావత్ దేశాన్ని డెంగ్యూ జ్వరం వణికిస్తోంది. ఈ వ్యాధి నివారణకు ముఖ్యంగా దోమల నిర్మూలనకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలి. పరసరాల పరిశుభ్రత చాలా ముఖ్యం. ఇందుకు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- భాగ్యరాజ్, పొన్కల్, ఆదిలాబాద్.

జంట వ్యాధులు

ఈ వారం మన అతిథి శ్రీ శివలింగం గౌడ్ ఆదర్శప్రాయుడు. జంట వ్యాధులు గున్యా, డెంగ్యూలు దేశాన్ని హడలకొడుతున్నాయి. పరిశుభ్రతలేమి, దోమకాటు వలన ఈ వ్యాధులు ప్రాణాంతకమయ్యాయి. వెన్ను దెబ్బ (పోటు) భయంకరమైంది. స్టెమ్‌సెల్ థెరపీ విజయవంతం అయితే వెన్ను సమస్యలు చాలావరకు మెరుగౌతాయి. టొమేటో బాత్, టొమేటో సూప్ వండర్‌ఫుల్ రుచి.

- వాస్తు రామచంద్రరావు, రామోజీనగర్, నెల్లూరు.

సరదాగా...

ఈసారి కార్టూన్లు, జోకులు ఎక్కువ సంఖ్యలో వుండి కనువిందు చేసిందీ సంచిక. వేటికవే హాయిగా, సరదాగా వున్నాయి.

ఆర్. విష్ణు, విజయనగరం

అభినందనలు

పరామర్శా, పర విమర్శా అంటూ నిర్మలగారు రాసిన ఆర్టికల్ బాగుంది. ఇది చదువుతున్నంతసేపూ నాకు తెలిసిన ఎందరో వ్యక్తులు గుర్తుకొచ్చారు. మనకు చిరపరిచితం అనిపించే ఎన్నో ఉదాహరణలను ఇస్తూ ఆయా పాత్రలు కళ్ళముందు కదిలేలా చక్కగా రాశారు. మొత్తానికి పరామర్శ అనేది ఎలా వుండాలో అరటిపండు వలిచి చేతికి అందించిన చందంగా రాసినందుకు రచయిత్రికి అభినందనలు.

ఎస్. అనీల్ కుమార్, గుడివాడ.

ఆలోచింపజేసినవిగా...

అట్టమీది కథగా అందించిన 'గున్యా పోలే డెంగ్యూ వచ్చే' చదివాం. ఔషధాలు వుండి కూడా కొన్నిసార్లు జబ్బు నయమవక అవస్తలు పడుతూ బతుకుబండి లాగించే సామాన్య మానవుడికి గున్యా, డెంగ్యూలు గుదిబండలుగా తయారై జీవన యాత్ర మరింత దుర్భరం అవుతోందంటే అందులో ఎంతమాత్రం అతిశయోక్తిలేదు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా అందించిన బలరాం కార్టూన్లు కేవలం నవ్వించడానికి అన్నట్లుగాక ఆలోచింపజేసినవిగా ఉండడం అభినందనీయం. యూత్ సత్తా ఏంటో తెలియజెప్పిన బొమ్మరిల్లు టీం రచయిత అబ్బూరి రవి సినిమా కబుర్లు బావున్నాయి. అభినందనలు.

- నేమానసుభాష్ చంద్రబోస్, శ్రీకాకుళం

సహజంగా

అక్టోబర్ 15 సంచికలో ఇచ్చిన కథ 'గ్యాసైపోయిందోచ్' అచ్చం మన ఇళ్ళలో జరిగే సన్నివేశంలా వుంది. ఏదో కథ చదువు తున్నట్లుగాక కళ్లెదురుగా జరుగుతున్నట్లు సహజంగా వుంది. గ్యాస్ విషయంలో ఇలాంటి అనుభవం దాదాపు అందరికీ అయ్యేవుంటుంది. ఒక సమస్యను కూడా సీరియస్‌గా కాకుండా ఇలా సరదాగా చెప్తే బాగా మనసుకు ఎక్కుతుంది అనిపించింది.

- వి. రామ్మోహన్, గన్నవరం.

కనువిప్పు

రుక్మిణి రాసిన 'రాత్రికి రాత్రే' ఆసక్తికరంగా వుంది. ఏమీ కష్టపడకుండానే ఏదేదో జరిగిపోతుందని, ఉట్టి అందుకునే సామర్థ్యం కూడా లేనివాళ్ళు ఆకాశానికి నిచ్చెన వేద్దామని కలలు కనేవాళ్ళు మనకు కనిపిస్తూనే వుంటారు. అలాంటివారికి కనువిప్పు కలిగించేలా వుందీ కథనం.

శాకమూరి నాగవేణి, విజయవాడ

ఆశిస్తూ...

అక్టోబర్ 15 నాటి స్నేహ సంచిక కవర్ పేజ్ ఎంతో ప్రత్యేకంగా, చూడముచ్చటగా వుంది. భవిష్యత్తులోనూ ఇలా వుండాలని ఆశిస్తూ...

జి. సువర్ణ, హైదరాబాద్

ఆసక్తి

సూపర్ హిట్టయిన బొమ్మరిల్లు చిత్ర రచయిత కబుర్లను అందించడం బాగుంది. తెరవెనుక కబుర్లు ఆసక్తి కలిగించేలా వున్నాయి.

బి. వెంకటేశ్వర్లు, అమలాపురం.

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	రూ.
రూ.130/-	రూ.170/-	రూ.210/-	510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ. 150/-కే ఇవన్నీ!

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

- కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు. ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

POST BAG NO.8569, New No. 203, Habibullah Road,
(Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

3882

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

.... Pincode



సెన్సూ కామన్ సెన్సు

రుక్మిణి

పాకెట్ మనీ

"డాడీ, ఈ నెల నుండి నా పాకెట్ మనీ కాస్త పెంచుతావా?!" మా అమ్మాయి అడిగింది.

ఈలోపు మా పుత్రరత్నం వెంటనే అందుకుని "కొంచెం ఏంటి, డబుల్ చెయ్యమను" అన్నాడు.

నాకు ఒళ్ళు మండి "ఎందుకటా, ఈ నెల నుండి మీ రాచకార్యాలేమైనా పెరిగేదుందా?" కోపంగా అన్నాను.

"అబ్బే... మా వయసు ఒకనెల పెరగలేదా డాడీ? అయినా నేను టెన్త్‌కు వచ్చా.. నైన్త్ క్లాసులో ఇచ్చినంతే ఇస్తానంటే ఎలా?" అమ్మాయి గునుస్తూ అంది.

"ఆఁ పెద్ద... మీ ఉద్యోగులకు డి.ఏ. పెరగలేదా ఏంటి?" అన్న మా వాడి మాటలకు మండినా నిభాయించుకున్నాను.

"సర్సరే... ఏమో... నీ వయసు ఒక నెల పెరిగింది నిజమే. నీ మెయింటెనెన్సు ఖర్చు కూడా పెరిగింది. ఒరే.. డి.ఏ. పెరిగింది. నిజం! ఇంట్లో ఖర్చులు అంటే అటు కూరగాయలు... పప్పులు... నూనె... బియ్యం రేట్లు ఇంకా పెరిగాయి. ఇక దాంట్లో మిగిలేదేముంది, తగులు తప్ప!" నా లాజిక్కు వాళ్ళు బిక్కమొహాలేశారు.

క్షణమాగి "సరే, ఓ పాతిక ఎక్కువిస్తాన్లే" అనడంతో వాళ్ళు వెలిగే ముఖాల్తో బయటపడ్డారు.

'పాకెట్ మనీ' అంటే జేబుఖర్చు అనుకోవాలా? జేబు ఖర్చు చేయదు. అయినా ఇది మన సంస్కృతి, ఆచారం కాదు. అట్లా అని పాశ్చాత్యులది కాదు. ఎందుకంటే విదేశాల్లో పదహారో, పదిహేడో ఏళ్ళు దాటిన పిల్లలందరూ ఆడామగా తేడా లేకుండా పార్ట్‌టైం ఉద్యోగాలు చేసి తమ ఖర్చులు వెళ్ళదీసుకుంటారని నా ప్రవాసమిత్రుడోసారి చెప్పాడు. మరి ఇట్లా నెలనెలా పిల్లలకు డబ్బులిచ్చే సూత్రం ప్రవేశపెట్టిందెవరబ్బా!

మా చిన్నతనంలో ఎపుడైనా వూర్లోకి సైకిల్ మీద చిరుదిళ్ళు అమ్మొచ్చినపుడు మేం బాగా మారాం చేస్తే పావలానో అర్ధరూపాయో ఇచ్చేవారు. బళ్లో మాక్కావాల్సిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్ళు అన్నీ మా నాన్నగారే కొని తెచ్చేవారు.

1980 తర్వాత కుటుంబాలకు ఆర్థిక భారం, అభద్రత పెరిగి నిత్యం ఆ సమస్యలతోనే సతమతమయ్యే పరిస్థితి క్రమంగా పెరిగిపోయింది. ఇక పిల్లలతో గడిపే సమయాన్ని టీవీలకు అప్పజెప్పారు. కానీ వారి కనీసావసరాలు ప్రస్తుతం పిల్లలకిలా ఇవ్వడంలో ఎలాంటి తప్పూ లేదు. ఎందుకంటే వాళ్ళు పోటీ ప్రపంచంలో జీవిస్తున్నారు. అభ్రదతాభావం వారిలోనూ గుబులు పుట్టిస్తుంది. ఏ క్షణాన ఏ అవసరాలొచ్చి మీద పడతాయో తెలీని గందరగోళం. బస్సులు బంద్ కావచ్చు. ఆటోలో రావాల్సి రావచ్చు. చెప్పలేంగదా.

పల్లెటూళ్ళలో కూడా ఇంటర్నెట్లు చొరబడుతున్న రోజులు. అంతా టెక్నికల్ మాయాజాలం. కార్పొరేట్ కాలేజీలు



పపంచ ఏకీకృత, స్వయం అభివృద్ధి ఆలోచనలు. సమిష్టితత్వం దూరంగా పోతున్నరోజుల్లో వ్యక్తి అవసరాలను గమనించేదెవరు? సరే... మనమైనా, గవర్నమెంటైనా అంతే! ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను కాంట్రాక్టర్లు, నాయకులు, అధికార్లు భోంచేస్తే.. ఆ కట్టని ప్రాజెక్టు కట్టి పారేస్తే అది చిరుజల్లుకే మటాష్, ఇంతే సంగతులు. ఇవీ అంతే. మనం ఇస్తున్న డబ్బును వాళ్ళు ఏ అవసరాలకు ఎట్లా వినియోగించుకున్నారో గమనించకపోతే తర్వాత తలలు పట్టుకోవాల్సిందే!

గౌరవప్రదమైన నిజాయితీయుతమైన, బాధ్యతాయుతమైన జీవితానికి ఈ చిన్న పెట్టుబడి ఉపయోగపడాలి. దుబారా, వ్యసనాల పాలిటబడితే అంతే సంగతులు. ఇప్పుడు ఎక్కువ శాతం ఈ కోవకు చెందినవే కావడం విచారకరం!

"అమ్మా, అమ్మా! వెయ్యి రూపాయలు కావాల్నే" (మా వాడు ఏనాడూ డైరెక్టుగా నన్ను అడగడు) మా ఆవిడ పైరవీ మొదలుపెడుతుంది.

"ఎందుకు?" అని అడగడానికి అత్యంత భయంకరమైన మా ఆవిడ అతిగారాం అడ్డుపడుతుంది.

"వాడికో పదిహేనువందలు కావాలట, ఇవ్వండి" ఆవిడగారు నిర్దాక్షిణ్యంగా సిఫారసు (శాసనం) చేసేస్తుంది. నేను తెల్లమొహమేసి విధిలేక పర్సు తీస్తాను. (అది నా బలహీనత)

"ఆఁ రెండువేలు ఇవ్వండి, పిక్నిక్ టూరట. ఊరుగాని ఊర్లో ఏం అవసరాలు పడతాయో. ఏమో చెప్పలేం!"

ఇది క్లయిమాక్స్ అని మీరనుకునేరు. కథ ఇంకా ఉంది. అనుకున్నట్లుగా మా వాడి చదువు బోల్తా పడింది. నేను రిటైరయ్యాను. పెన్షను వస్తుంది. వాడు తన గారాల అమ్మతో కొత్త పల్లవి అందుకున్నాడు. 'నాన్న పెన్షన్లో కొంత భాగం నాకు నెలనెలా పారేస్తే 'ఇంకేం' ఇబ్బందులుండవు. మీ ఇష్టం... నేను చెప్తున్నది మీ మంచికే!'

✤

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు
న్యాయ సంబంధమైన
ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం
చేయాలో పాలుపోక
సతమతమవుతున్నారా? అయితే వెంటనే
ఆ వివరాలను మాకు తెలియజేయండి.
న్యాయవాది
శ్రీ ఒ.ఎల్.నరసింహారావు
[illegible]
- 500 020.

విడాకులు తీసుకోవాలని అనుకుంటున్నాను

సార్, నాకు 3 నెలల క్రితం వివాహం జరిగింది. కాని నా భార్యకు రెండు చెవులూ వినరావు. కనీసం లోక పరిజ్ఞానం కూడా లేదు. అందంగా ఉన్నది కాబట్టి చేసుకున్నాను. వారి తల్లిదండ్రులకు అన్ని విషయాలూ తెలిసినప్పటికీ కావాలనే చెప్పకుండా వివాహం చేశారు. నెల రోజుల క్రిందట అమ్మాయి తండ్రి మా ఇంటికి వచ్చినప్పుడు అన్నీ తెలిసినప్పుడు నాకు ఎందుకు చెప్పలేదు అని నిలదీస్తే, నాపైకి ఎదురు దాడికి దిగి కూతురిని తీసుకొని వెళ్ళారు. ఇప్పుడు నా వయసు కేవలం 20 సంవత్సరాలు. అక్కడ అమ్మాయి జీవితం దెబ్బతినేమాట నిజమైనప్పటికీ ఇక్కడ నా భవిష్యత్ రీత్యా వివాహం చేసుకుని ఎక్కువ రోజులు కాలేదు. కాబట్టి, విడాకులు తీసుకోవాలని అనుకుంటున్నాను. కాబట్టి నా యందు దయతలచి, విడాకులు ఎలా తీసుకోవాలో, సలహాతో పాటు సూచనలు ఇచ్చి, నా భవిష్యత్‌ను నిలబెట్టాల్సిందిగా కోరుతున్నాను.

వి. ఎన్. యాదవ్, యాదగిరి గుట్ట.

ఒ.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది
9848894240



మీ ఆవిడకున్న చెవుడు అనేది పెద్ద జబ్బుకాదు. మీరు సావధానంగా ఆలోచించండి. మీ ఆధునికమైన టెక్నాలజీలో ఎన్ని సదుపాయాలు వచ్చాయి, దాంట్లో ఎన్నో రకాల, హియరింగ్ ఫోన్స్ సదుపాయం ఉంది. మీరు మంచి డాక్టర్ గారికి చూపించి అలాంటి పరికరాలు ఉపయోగించి, మీ సంసారాన్ని చక్కదిద్దుకోవడమే కాకుండా ఆ అమ్మాయి జీవితానికి ఓ ఆధారం కాగలరు.

అమ్మాయికి అలాంటి జబ్బు ఉన్నదనేది వారి తల్లిదండ్రులు మీకు చెబితే సరిపోయేది. పెళ్ళి తరువాత ఇలా మనస్పర్థలు వచ్చేవికావు. మీరు తప్పనిసరిగా విడాకులే కోరుకుంటే మాత్రం సెక్షన్ 12(4) హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం తనకున్న ఓ జబ్బు సంగతి చెప్పకుండా మోసం చేసి పెళ్ళి చేశారని దాని రద్దు కోరుతూ మీ దగ్గరలోని సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో దావా వేయవచ్చును. కానీ అది జీవితంలో నయం కాని జబ్బు అయితేనే మీరు విడాకులు పొందగలుగుతారు.



ఇంటి సంగతులు

ఇంద్రగంటి జానకీబాల

తల్లీ-పిల్లలు



నానీ ఇల్లంతా తిరుగుతూ, పరుగెడుతూ, గంతులేస్తూ నానా హంగామా చేస్తుంటే వాడి వెంటబడి ఎడం చేతిలో అన్నం గిన్నె, దానిలో వెండి చెంచా తీసుకుని, తనూ పరుగులు పెడుతూ అన్నం తినిపించే ప్రయత్నం చేస్తోంది కీర్తి. ఆమె చుడీదార్ వేసుకుని ఉన్నందున కొంగు జారి పోవడం, దోపుకోవడం గొడవ లేదు కనుక నానీతో సమంగా పరుగులుపెడ్తోంది గానీ అన్నం తినిపించటం మట్టుకు ఆమె వల్ల కావడంలేదు. ఇంతలో పక్కింటి సులోచన వచ్చింది. కీర్తి, సులోచన దగ్గర దగ్గరగా ఒకే వయసువారు కావడం వల్ల, కొంచెం స్నేహంగా, ఎక్కువ పోటీగా వుంటారు. ఆమె కొడుకు చంటి కూడా నానీ వయసువాడే. ఇంక చెప్పేదేముంది? ఇద్దరూ తమ కొడుకుల గురించి చెప్పుకుంటూ వాళ్ళ అల్లరిని చిలవలు పలువలుగా వర్ణించుకుంటూ మురిసిపోతూ ఉంటారు. వాళ్ళిద్దరికీ రోజులో ఎక్కువ సమయం అదే పెద్ద కాలక్షేపం.

"చూడు సులోచనా, అస్సలు ఒక్క ముద్ద అన్నం తినడు. వీడితో వేగలేక పోతున్నా" అంది కీర్తి.

"నువ్వలా తిప్పి పెట్టడం మానేసేదాకా వాడికి అన్నంమీద ధ్యాస రాదు" అంది పైకి.

లోపల మాత్రం 'అస్తమానం, చాక్లెట్లూ, కేకులు పెడ్తూ ఇంకా అన్నం తినడని బాధ పడితే ఎలా?' అని ఎగతాళిగా అనుకుంది.

"తిప్పకపోతే అదీ తినడు" అంటూ దీర్ఘం తీసింది కీర్తి పైకి. 'ఎదుటి వాళ్ళకి చెప్పేటందుకే. తను మాత్రం కొడుకును బతిమాలి బామాలి అన్నం తినిపించదా?' అనుకుంది లోపల.

ఇద్దరి పిల్లలూ మహా అల్లరి చేస్తారు. వాళ్ళ తప్పేం లేదు. ఆ వయసులో పిల్లలు అన్నీ పాడు చెయ్యడం, పగుల గొట్టడం, దూకడం, పరుగులెట్టి పడి దెబ్బలు తగిలించుకోవడం, రక్తాలు కారి అర్జంటుగా హాస్పిటల్‌కి పరుగులెత్తించటం సహజమే. కనుక తల్లులు వాళ్ళ చేష్టల్ని సహజంగా తీసుకుని, వాళ్ళను కొట్టకుండా ఓర్పుగా ప్రవర్తించి అదుపు చెయ్యాలి. కానీ ప్రతీ తల్లీ తన బిడ్డను ఎవరేనా తప్పు పడితే అది తననే అన్నట్టుగా బాధపడిపోయి, పిల్ల ప్రవర్తనను అడ్డంగా సమర్థించేసి నవ్వుల పాలై పోతూంటారు. పిల్లలు అల్లరి చేయడం సహజం. అది పెద్దలు భరించలేక పోవడమూ సహజమే. ఈ రెండింటికీ సమన్వయం ఎక్కడా అంటే మన, పరాయి అనేచోట చేస్తూవుంటాం మనం. అది తప్పు. మన పిల్లలు చాలా మంచివారు. ఎదుటి వాళ్ళ బిడ్డలు అల్లరి వాళ్ళు అనే భావంలోంచి ఆలోచిస్తే సమస్యను పరిష్కరించటం సాధ్యం కాదు. స్టూడెంట్ ఈజ్ గుడ్. బట్ స్టూడెంట్స్ ఆర్ బ్యాడ్ అనే ఇంగ్లీషు నానుడి ఇక్కడ కూడా వర్తిస్తుంది. ఒక్కడే ఉన్నప్పుడు బుద్ధిగా ఉన్నా మరొక జతగాడు కనిపించగానే ఉత్సాహంగా ఆటలు మొదలుపెడతారు. అదే ఒక్కోసారి అల్లరిగా, భరించరానిదిగా మారుతుంది. ఎదుటివాళ్ళింటి కెళ్ళినప్పుడు అవీఇవీ పాడుచెయ్యడం, పగలగొట్టడం చేస్తూంటారు. పిల్లలకు ఇంట్లోనే నెమ్మదిగా బోధపడేలా చెప్పాలి. ఎదుటివారి ముందు వాళ్ళు రెచ్చిపోతారు.

సులోచన ఇంట్లో రిమోటు బద్దలు కొట్టేశాడు నానీ. లబోదిబోమన్నారు. నాలుగురోజుల తర్వాత చంటి వెళ్ళి కీర్తి వాళ్లింట్లో సెల్‌ఫోన్ ధ్వంసం చేశాడు. ఇద్దరూ చెల్లుకి చెల్లు అని సరిపెట్టుకున్నారు గానీ "మా చంటి అస్సలు అల్లరి చెయ్యడు. బుద్ధిగా ఉంటాడు. అదిగో ఆ నానీని చూసి నేర్చుకుంటున్నాడు" అంటుంది సులోచన.

"మా నానీ ఒట్టి అమాయకుడు. అమ్మో! ఆ చంటి ఉన్నాడు చూడండీ.. అసాధ్యుడు. వాడే వీడికన్నీ అల్లరి పనులు నేర్పిస్తున్నాడు. వాడి సాహసంవల్ల వీడిలా అవుతున్నాడు" అంటుంది కీర్తి.

ఇలా ఇద్దరూ పిల్లల్ని వాళ్ళ తప్పులనుండి రక్షిస్తూ రోజురోజుకీ వాళ్ళని పెంకిఘటాలుగా తయారు చేస్తున్నారు. ఇద్దరు తల్లులూ పైకి బాగానే ఉన్నప్పటికీ లోపల్లోపల గుర్రుగా ఉంటారు. ఒకరోజు పిల్లలిద్దరూ ఇంటిముందు పోసి ఉన్న ఇసుకగుట్టమీద కుస్తీపడుతూ కొట్టుకుంటున్నారు. సులోచన, కీర్తి పరుగుపరుగున బయటి కొచ్చారు. అందులో నానీ గట్టిగా ఏడుపందుకున్నాడు. చంటి ఉక్రోషంగా చూస్తున్నాడు. సహజంగా ఏడుస్తున్నవాడే దెబ్బ తిన్నాడనుకుంటారు. అదే జరిగింది. పిల్లాడ్ని దగ్గరికి లాక్కున్ని వెంటనే "ఏంటి చంటీ, మా వాడ్ని అలా కొట్టావ్?" అంది సులోచన.

"మొదట మీవాడే కొట్టాడు చంటీని" అంటూ వచ్చింది కీర్తి.

ఇంతలో బయటినుంచి వచ్చిన లలితా టీచర్‌ని చూశారిద్దరు తల్లులు.

"మీరిద్దరూ కొట్టుకుంటే టీచరు ఇద్దర్నీ కొడుతుంది" అని సులోచన, కీర్తి ఏక కంఠంతో పిల్లల్ని బెదిరించారు.

వెంటనే లలిత, "నేనెందుకు కొడతాను? అసలు పిల్లల్ని కొట్టడానికి నేను వ్యతిరేకిని. టీచర్ని అయినా ఎప్పుడూ నా చేతిలో బెత్తం వుండదు" అని ఇద్దర్నీ దగ్గరికి తీసుకొని "తప్పు" అంది.

"మీ పిల్లల తప్పులు దగ్గరుండి సరి సరిదిద్దలేక కనిపించే వాళ్ళని చూపించి వాళ్ళు కొడతారు. వీళ్లు కొడతారు అని చెప్తారెందుకు? పరాయివాళ్ళంతా కొట్టే చెడ్డవాళ్ళు. మీరు మంచివాళ్ళు అనా మీ ఉద్దేశం. అది చాలా తప్పు. అన్నం తినకపోతే, 'అదిగో ఆ ఆంటీ కొడ్తుంది' అనడం 'ఏడుపు ఆపకపోతే ఆ అంకుల్ కొడతారు' అనడం చాలా తప్పు. వాళ్ళ అవసరాన్ని తీర్చి, సముదాయించి, బుజ్జగించండి. అంతేగానీ కనిపించిన వాళ్ళని చెడ్డవాళ్లుగా చూపించి పిల్లల్ని చెడగొట్టకండి" అంది లలిత.

ఇద్దరు తల్లులు అవాక్కయిపోయారు. టీచరు మాటలు అర్థం చేసుకోవడానికి వాళ్ళకెంతో సమయం పట్టింది.

ఇలా వుందామా...

మొలకలపల్లి కోటేశ్వరరావు

శ్రమ ... శ్రామికులు



రాజారావుకి ఇరవై ఎకరాల పొలం ఉంది. రెండు బోర్లు కూడా ఉన్నాయి. ఎప్పుడూ పదీ పన్నెండుమంది కూలీలు, ఆయన పొలంలో చెమటలు చిందిస్తూ-కలుపుతీయడమో, నాట్లు వేయడమో, కోత కోయడమో, ఏదో పని చేస్తుంటారు.

రాజారావు వాళ్ళ వెనుకనో, గట్టుమీదనో నిలబడి నెత్తిమీద టర్కీటవలో, గొడుగో వేసుకొని ఎండలోనో, వానలోనో చాకిరీ చేస్తున్న పేద శ్రామికుల్ని అజమాయిషీ చేస్తూ గదమాయిస్తుంటాడు.

పని చేస్తున్న శ్రామికులంటే ఆయనకు విలువా గౌరవాల్లేవు. ఆడవాళ్లను 'ఒసెయ్' అనీ, 'ఏమేయ్' అనీ, మగవాళ్ళను అతని కంటే వయసులో ఎంత పెద్దవాళ్ళయినా సరే, 'రేయ్' అని తప్ప పేరు పెట్టి ఎన్నడూ పిలిచి ఎరుగడు.

ఆ కూలీలు అతన్ని బాగా తిట్టుకుంటూనే, అసహ్యించుకుంటూనే, మాటకి మాట వడ్డిస్తూనే పని చేస్తుంటారు.

❂ ❂ ❂

ఒక ఫ్యాక్టరీలో వందలమంది కార్మికులు పని చేస్తుంటారు. ఆ ఫ్యాక్టరీ యజమాని సాయంత్రం సమయంలోనో, ఉదయం వేళలోనో పడవంత కారు వేసుకుని సూటూ బూట్లతో షికారుకి వచ్చినట్లుగా వచ్చి, మేనేజర్లకు కొన్ని ఆదేశాలు జారీచేసి వెళ్ళిపోతాడు. కార్మికులకు యజమాని ముఖం కూడా తెలీదు. అయినా ఉత్పత్తులకోసం శ్రమిస్తున్నారు.

చాలీచాలని జీతాలతో విసిగి వేసారి ఒకసారి సమ్మెచేసి, ఫ్యాక్టరీ గేటుముందు ఆందోళన ప్రారంభించారు. యజమాని పోలీసుల్ని ఉసిగొల్పాడు. పోలీసులు ఆ కార్మికుల మీద పడి అతి దారుణంగా కొట్టారు. కొందరికి కాళ్లూ చేతులూ విరిగాయి. ఇంకొందరికి తలలు పగిలాయి. వాతావరణమంతా బీభత్సంగా తయారైంది, కేవలం జీతాలు పెంచమని కోరినమాత్రానికి.

❂ ❂ ❂

ఒక హోటల్లో... బాల కార్మికుడు, అంటే పదేళ్ళ పిల్లవాడు, కస్టమర్లు తిని వదిలి పెట్టిన ఎంగిలిప్లేటూ, గ్లాసులూ తీస్తూ టేబుల్స్ అన్నీ శుభ్రపరుస్తున్నాడు. ఆ క్రమంలో నీళ్ళతో నిండిన గ్లాసు ఆ పిల్లాడి చేయి తగిలి, పెద్దశబ్దంతో కిందపడి కింద మడుగైంది. కౌంటర్‌లో కూర్చున్న యజమాని వెంటనే వచ్చి, "ఏరా...కళ్ళు కనపట్టం లేదా? వళ్ళు తెలియటం లేదా? దున్న తిన్నట్టు తింటావు, చేతుల్లో సత్తా లేదా?" అంటూ తిడుతూ కొట్టాడు. నిజానికి ఆ పిల్లవాడు చాలా చాలా జాగ్రత్తగా, అతి శుభ్రంగా టేబుల్స్ పని చేస్తుంటాడు. అయినా వాటి వంటి మీద దెబ్బలు!

❂ ❂ ❂

అంజలి, ఆంజనేయులు దంపతులు. ఇద్దరూ ఉద్యోగస్తులే. ఇద్దరూ బద్ధకస్తులే. పైగా పిసినిగొట్టులు! ఆ సోమరిపోతులకు పనిమనిషి లేనిదే జరగదు. ఆమె రానిరోజు ఇల్లంతా గందరగోళం, చివరికి రణరంగం. ఆమె లేకుంటే జరగనప్పటికీ, ఆమెకి మాత్రం కాసిని టీ నీళ్ళు ఇవ్వడానిక్కూడా మనసొప్పదు. జీతం విషయంలో కూడా గీచి గీచి బేరమాడి, అతి తక్కువ జీతానికి కుదుర్చుకున్నారు. వాళ్ళకేమో నెలజీతం వేలల్లో కావాలి. పనిమనిషికి మట్టుకు డబ్బూ విలువా అవసరం అనుకోరు. ఆవిణ్ణి కనీసం మనిషిగా పరిగణించరు. అక్కడికి తామేదో ఉన్నతులైనట్లు, పని మనిషి తక్కువైనట్లూ...

❂ ❂ ❂

మనం హాయిగా, ప్రశాంతంగా పడుకుని తెల్లారి ఆరుగంటలకో, ఏడు గంటలకో నిద్రలేచి, వీధిలోకి వస్తే శుభ్రంగా దర్శనమిస్తుంది. రాత్రి చెత్తా చెదారం, వ్యర్థాలతో నిండిన వీధి తెల్లారే సరికి శుభ్రంగా ఉంటుంది. ఎలా సాధ్యం? వేకువ జామున నాలుగు గంటలకే పనిలోకి వచ్చి, ఎక్కడెక్కడి అసహ్యాలతో నిండిన వీధుల్ని స్వీపర్లు శుభ్రం చేస్తేనే అది సాధ్యమైంది. వీధులేకాదు. సైడు కాలువల్లోని మురికిని కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుంటారు. అయినా ఆ కార్మికులకు సమాజంలో గుర్తింపులేదు. హోదా లేదు. గౌరవం లేదు. వాళ్ళకు కనీస వేతనాలు కూడా ఉండవు.

భుజానికి పెద్ద పెద్ద సంచుల్ని తగిలించుకుని వీధుల్లోనూ, చెత్తకుప్పల్లోనూ, గార్బేజిల్లోనూ, చెత్తా చెదారంతో నింపేయడం పింగ్ యార్డుల్లోనూ – పదేళ్ళ పిల్లాడి దగ్గర్నించీ ముసలాళ్ళ వరకూ స్త్రీలు, పురుషులూ పాలిథిన్ కవర్లను, ప్లాస్టిక్ వస్తువుల్నీ, మనకి పనికిరావని పారేసిన చెత్తను ఏరుకుంటూ కనపడుతుంటారు. వాళ్ళ వంటి మీద సరిగా బట్టలుండవు. ఉన్నా, అవి నల్లగా మురికితో నిండి ఉంటాయి. ఆ ప్లాస్టిక్ చెత్తను ఏరుకునే శ్రమజీవులు భూమికీ, పర్యావరణానికీ, మన సమాజానికీ చేస్తున్న మహోపకారం వెలకట్టలేనిది. ప్లాస్టిక్‌గానీ, పాలిథిన్ కానీ భూమిలోనికి కూరుకుపోతే... భూగర్భజలాలు, పంటలు, మొక్కలకు తద్వారా భావితరాలకు కనపడని భయంకరమైన హాని చేస్తాయి.

ఇలా ఒక పని కాదు, ఒక శ్రమ కాదు. కోట్ల కొద్దీ శ్రామికులూ, కార్మికులూ, కర్షకులూ... తిండికీ, బట్టకీ నోచుకుని ఈ అభాగ్యజీవులకు మన సమాజంలో ఏపాటి గౌరవం లభిస్తోంది? శ్రమకి, శ్రామికులకి గౌరవప్రదమైన స్థానం లేదు, హోదా లేదు. మనం సుఖంగా జీవించగలుగుతున్నామంటే, దాని వెనుక ఎందరో శ్రామికుల తోడ్పాటు, కృషి ఉన్నాయి.

శ్రమంటే ఏమిటో తెలీకుండా, చెమట చిందకుండా, కాలు కింద పెట్టకుండా, వంటిమీద బట్ట నలక్కుండా, సర్వ సౌఖ్యాలు అనుభవిస్తూ సంపదను కూడబెట్టుకుంటోన్న పరాన్నభుక్కులకు ఆ సంపద ఎక్కడినించి వస్తుందో తెలీదు.

శ్రమ సంపదే దేశ సంపద. దేశంలోని సమస్త సంపదా శ్రామికుల శ్రమ ఫలమే! అయితే ఆ శ్రమ ఫలం ఎవరికి చెందుతుందనేది వేరే విషయం. ప్రపంచంలో శ్రమ లేకుండా ఒక్క రూపాయి రాదు. డబ్బు శ్రమకి మారు రూపమే.

ఈ లోకమే శ్రమ జీవుల భుజస్కంధాలపై ఉంది. అలాంటి ఉన్నతులైన శ్రామికుల్ని తక్కువ చేసే ధోరణుల్ని నిరసిద్దాం. శ్రమని ఆదరిద్దాం. శ్రామికుల్ని గౌరవిద్దాం. శ్రమకై జీవన సౌందర్యాన్ని స్వాగతిద్దాం.

♣

సీరియల్

గొల్లపూడి నారాయణరావు

(జరిగిన కథ)

కోదండరాంరెడ్డిని నరకయాతన పెట్టారని తెలిసి చాలా బాధపడ్డాడు ఏసురత్నం. 'వాళ్ళకు మీ ఉసురు తగుల్తుందిలెండి' అని ఓదార్చి తినేందుకు ఊచబియ్యం తెచ్చిచ్చాడు. నొప్పితో దవడలు కదలనీయకపోవడంతో నమలకుండానే మింగుతూ, పటేలు నరికేయించిన నిమ్మ, బత్తాయి మొదలైన చెట్లను చూస్తూ రోజులు బాగాలేవని చింతించాడు.

(41వ వారం)

"అంతేనండయ్యగారూ" అన్నాడు.

"మనరోజులు బాలేవు. అదీగాక ఆ రోజున పటేలుగారు నన్ను కొడుతోంటే తమరు అడ్డం వచ్చారు. ఆయనకదే కసి, దానివల్లే తమరికిన్ని కట్టాలు చుట్టుకున్నాయేమోననిపిస్తోంది"

"అదేం మాటరా? ఆ కాస్తదానికే నామీద పగ సాధిస్తున్నాడనా? అదేం కాదు"

"మరెందుకంటారు? ప్రతాపయ్యగారు సంగంలో తిరుగుతున్నారనా?"

"అదీకాదు, పైకిమాత్రం ప్రతాపరెడ్డి ఎక్కడున్నాడో చెప్పమంటూ కొట్టించాడు. కానీ అసలు విషయం వేరే ఉందని నా సందేహం"

"మీకూ వారికీ వేరే విషయాలేమున్నాయి అయ్యగారూ?"

"ఎందుకు లేవురా? అతడికి నాపైన ఎన్నో కక్షలున్నాయ్. అఖిలాండమ్మని అతగాడి కొడుక్కు ఇవ్వమని అడిగాడు. నేను ఇవ్వనన్నాను. అదొకటి, అతడింట్లో గుడ్డలు చాకలి కైలాసం ఉతక్కుండా మురగవేసిన రోజుల్లో నేను వాడితో చెప్పి ఉతికించలేదని ఇంకొకటీ, వాడవాళ్లందరినీ అతడికి నాటు వేయకుండా నేనే చెడగొట్టానని మరొకటి. ఇలాంటివన్నీ కల్పించుకుని నాపై ఊరికే కత్తికట్టాడు. నా సర్వనాశనానికి చూస్తున్నాడు..."

మధ్యలో కలిగించుకుని "అయ్యగారూ తమరు మాటల్లో పడి ఊచబియ్యం తినడమే మానేశారు" అన్నాడు ఏసురత్నం.

అతడు జ్ఞాపకం చేసేసరికి ఇంకో గుప్పెడు బియ్యం తీసుకున్నాడు కోదండరాంరెడ్డి. నోట్లో పోసుకున్నాడు. "ఏమిరా ఏసూ, అన్నట్టు అడగడం మర్చిపోయాను. ఇవాళ మనింటివైపుకు వెళ్లావా? చిన్నమ్మగారు, పెద్దమ్మగారు ఇద్దరూ కనిపించారా?" అనడిగాడు.

"ఇంటికి మాత్రం వెళ్లలేదు అయ్యగారూ. కానీ ఇద్దరూ ఇల్లు వదిలిపెట్టి పోయారని తెలిసింది"

కోదండరాంరెడ్డి నిలువునా నీరయిపోయాడు. "ఇద్దరూ ఆడవాళ్లే. ఎటువెళ్లారో, ఎన్ని కష్టాలు పడుతున్నారో" అన్నాడు. "అసలు వాళ్లకేమిటి భయం? ఇల్లు వదిలిపోవలసిన కర్మేమిటి?" అన్నాడు తిరిగి.

"బడేమియా తమ్ముడు ఛోటామియా శవం మన సందులో వున్న పాతరలో దొరికిందట. మనవారం పరారీ కావడం, మన పాతరలో ఈ శవం దొరకడం – రెంటికీ ఏదో సంబంధం ఉందని ఊరంతా గుప్పుటిల్లిపోతోంది"

"మనింట్లో వాడి శవం దొరకడమేమిట్రా?"

"నాకు మాత్రం ఏం తెలుసునయ్యగారూ? వాడి తలపై గొడ్డలి దెబ్బలున్నాయట. మన చిన్నమ్మగారే గొడ్డలి తీసుకుని బాది వాణ్ణి చావగొట్టిందని వదంతి"

భారంగా నిట్టూర్చి "ఏసూ, ఇవన్నీ నాకు చెడురోజులు. చూస్తుండగానే ఈ రెండు రోజుల్లో ఎంత దుర్దశ పట్టుకుని వచ్చింది" అన్నాడు.

ఆ సమయానికల్లా ఊరివైపు నుండి కేకలు, చావుదెబ్బలు వినవచ్చినయ్. ఇద్దరూ ఆ వైపుకు చూశారు. బ్రహ్మాండమైన పొగ కనిపించింది. ఆ పొగలో నుండి అమితమైన మంటలు నాలుకలు చాచుతూ కనిపించినయ్.

"ఊరు కాలిపోతాంది అయ్యగారు" అని గావుకేక పెట్టాడు ఏసురత్నం. వెంటనే లేచి బిళ్ల దూలం పైకి ఎక్కి నిల్చున్నాడు. "తగులబడుతోంది ఎవరి ఇల్లు?" అనడిగాడు ఆదుర్దాగా.

"ఇంకేముంది అయ్యగారూ, కాలే ఇల్లు మనదే"

"మనది డాబా గదురా? మనది కాలడం ఏమిటి?"

"మనదే అయ్యగారూ, అవిగో మన సందునున్న జామచెట్టుకూడా కాలిపోతోంది. కిరసనాయిలు పోసి నిప్పు ముట్టించారు కామాలు దొంగలంజాకొడుకులు"

కోదండరాంరెడ్డి నీరెక్కిన కాళ్లు పట్టుకుని నెమ్మదిగా దూలంపైకి ఎక్కి నిక్కి చూశాడు. డాబా కాలిపోతూ మంటల్లో కనిపించింది. నిట్టూరుస్తూ కిందికి

దిగాడు. ఆకాశం ఎత్తున విజృంభించి లేస్తున్న మంటలవైపు వెర్రిగా చూస్తూ నిలబడ్డాడు. కాసేపటికి అతడి కంటినిండా నీరు నిండుకుంది. కంఠం పూడిపోయింది.

"ఏసూ" అని పిలిచాడు.

"ఏమిటయ్యగారూ?" అన్నాడు ఏసురత్నం. అతడు ఇంకా బిళ్ల దూలం మీదనే నిలబడి ఉన్నాడు.

"ఈ గ్రామానికీ, నాకూ రుణం తీరిపోయిందిరా" అన్నాడాయన. ఆ మాటల్లోని అర్థం తెలియక తెల్లమొగం వేసి చూస్తున్నాడు ఏసురత్నం.

తిరిగి కోదండరాంరెడ్డి "బతికుంటే తిరిగి ఏనాటికైనావచ్చి మీ అందర్నీ చూస్తాను. వెళ్లి వస్తా ఏసూ" అన్నాడు. కన్నీరు బొటబొట కార్చాడు. అక్కడినుంచి దక్షిణ దిక్కుకేసి సూటిగా నడక సాగించాడు.

ఏసురత్నం బిళ్ల దూలంపై ఉండి "అయ్యగారూ! అయ్యగారూ!" అంటూ కేకలు పెట్టాడు. వినిపించుకోకుండానే చరచర ముందుకుసాగాడు. కోదండరాంరెడ్డి.

ఏసురత్నం బిళ్ల దూలంపై నుండి కిందకు దూకాడు.

"అయ్యగారూ" అని పిలుస్తూ వెంటపడ్డాడు. కానీ కోదండరాంరెడ్డి గబగబా నడిచి సమీపంలో ఉన్న జొన్నచేలో ప్రవేశించి కనిపించకుండాపోయాడు. ఏసురత్నం బిక్కమొగం వేసుకుని వెనక్కి తిరిగాడు.

❋❋❋

కోదండరాంరెడ్డి డాబా తగులబడి మరునాటికల్లా చల్లారిపోయింది. పటేలు లోపల ఉక్రోషమంతా కొంత వరకు ఉపశమించింది. ఈరోజు నుండి అతను ఉల్లాసంగా రజాకారుల బృందంతో చుట్టుపట్ల గ్రామాలకు పోయి వస్తున్నాడు. అతడికదొక విధమైన సరదాకింద కాలం గడిచిపోతోంది.

సాయంకాలం వేళ. అప్పుడే గ్రామాలవైపుకు సర్కూటు వెళ్లివచ్చిన వారంతా అలసటతో అడ్డంపడ్డారు. హవల్దారు, పటేలు ఇద్దరూ వరండాలో మంచాలపై కూర్చుని ఉన్నారు.

హుసేను సాహెబు అచ్చటకు వచ్చాడు. "ఈ పూటకు కూరేం చేయమంటారు?" అనడిగాడు.

"నిన్న పట్టుకొచ్చిన వేటను హలాల్ చేయండి" అన్నాడు పటేలు.

హవల్దారు వారించి "హలాల్ గిలాల్ వద్దు. ఆకలీ అవతాంది. జల్దీ అండా పకావ్" అన్నాడు. ఆ మాటలతో హుసేను సాహెబు లోపలికెళ్లాడు.

"హేమ్టీ పటేలు సాబ్ మాంసం తినడాన్కి మన్సు పోతాంది?" అన్నాడు తిరిగి హవల్దారు నవ్వుతూ.

"అఫ్పే నాకేమంతగా ప్రీతిలేదండి. మీకు ప్రతిపూటా నీచు ఉండాలి కదా అని హలాల్ చేయమన్నాను" అన్నాడు పటేల్.

"రేపు అయితే బడేమియా సాబ్ గూడా వస్తడు. ఆయన వచ్చిన తర్వాత దాన్కీ హలాల్ చేసి పలావ్ చేయిపిస్తాం" అన్నాడు హవల్దారు.

"నిజమే. రేపు బడేమియాగారు వస్తామనేగదా చెప్పి వెళ్లారు. కానీ వారు రావడానికి వీలుపడుతుందో లేదో?" అన్నాడు హవల్దారు.

"తప్పకుండా వస్తారు. ఇయ్యాల్టితో చోటామియా కఫన్ దఫన్ అంతా ఐతది" అన్నాడు హవల్దారు.

వారిద్దరి మధ్య సంభాషణ అంతటితో అంతమయింది. కాసేపాగిన మీదట పటేలు "సుందరిగా" అంటూ పిలిచాడు.

ఆ పిలుపుకు సందున కట్టెపుల్లలు పగలవేస్తున్న సుందరం గొడ్డలినక్కడే వదిలేసి ఇంటిచుట్టూ తిరిగి పందిట్లోకి వచ్చాడు. "పిలిచారా, అయ్యగారూ?" అనడిగాడు.

"ఇవ్వాళ అందరూ వెట్టికి వచ్చార్రా" అడిగాడు పటేలు.

"వచ్చామయ్యగారూ"

"మీరంతా ఇవాళ ఏం పనిచేశారు?"

"కొంతమందిమి కట్టెపుల్లలు ఏరుకుని తెచ్చాం. కొంతమందిమి విస్తళ్లకు ఆకులు కోసుకొచ్చాం"

"సరే, ఇక నీవు వెళ్లి రెండు కాగుల నీళ్లు కాగబెట్టు. హవల్దారుగారికి కావాలి" అన్నాడు.

సుందరం తలూపుతూ సందుకు తిరిగి వెళ్లిపోతున్నాడు.

"అరేయ్ సుందరం, ఇంకో మాటుంది ఇటు రారా" అని పిలిచాడు పటేలు. వెళ్లిపోతున్న సుందరం వెనుకకు తిరిగి వచ్చాడు.

"నీళ్లు వెచ్చబెట్టిన తరువాత వాడకెళ్లి రూబేనుగాణ్ణి రమ్మన్నానని చెప్పు" అన్నాడు పటేలు. తిరిగి సుందరం తలూపాడు.

"ఇంటికెళ్లగానే రమ్మని చెప్పు. మరచిపోయావంటే తోలు ఎగరగొట్టేస్తాను జాగ్రత్త" అన్నాడు పటేలు తిరిగి.

"చెప్తాలెండి. ఇంకా మరచిపోతానా?" అంటూ సుందరం సందుకెళ్లిపోయాడు. పటేలు లేచి వంటగదివైపు నడిచాడు.

వంటగదిలో హుసేను సాహెబు, కాశింసాహెబు ఇద్దరూ కూర్చుని కోడిగుడ్లు పొట్టు వలుస్తున్నారు.

"కూరుసోండి పటేలు సాబ్" అన్నాడు హుసేను.

పటేలు కూర్చోడానికి అక్కడేమీ కనిపించలేదు. దీపం ఉంచే ముక్కాలి పీట మాత్రం కనిపించింది. దీపం తీసి కిందపెట్టి దానిపై నెమ్మదిగా కూర్చున్నాడు.

"ఎన్ని గుడ్లు వేశారు?" అడిగాడాయన.

"డెబ్బయ్ అయిదు" అన్నాడు హుసేను.

"ఈ పూటకు చాల్తాయా?" అడిగాడు పటేలు.

"చాల్కపోతే హేమిటీ సేస్తాం? సరిపుచ్చుకుందాం" అన్నాడు హుసేను.

అప్పటికీ గుడ్లుపైన పొట్టు వలవడం పూర్తయింది.

కాసిం సాహెబు మూడు ప్లేట్ల నిండా గుడ్లుపెట్టి ఒక ప్లేటు పటేలు ముందు, ఇంకొకటి హుసేను ముందు పెట్టి మరొకటి తన ముందు ఉంచుకున్నాడు.



"అబ్బెబ్బే నాకొద్దు, అలవాటు లేదు" అంటూ తన ముందు ఉంచిన ప్లేటును వారి ముందుకు నెట్టాడు పటేలు.

"అరె క్యాబాత్‌హై పటేల్‌సాబ్, గుడ్డా తినరూ?" అన్నాడు హుసేను. గుడ్లు నింపిన ప్లేటును తిరిగి పటేలు ముందు ఉంచాడు.

"ఒక్కిగుడ్డు తినడం అలవాటు లేదు హుసేను గారూ, అన్నంతో తింటానులే"

"నీదీ ఫైర్ చేసేసర్కీ మాదీ ప్రాణాలు ఎగ్రిపోయినయి భాయ్ సాబ్" అన్నాడు హుసేను.

"నిజమయా మాది గుండెల్ ముక్కల్ ముక్కల్ అయిపోయినయ్" అన్నాడు కాశిం.

సిపాయి నవ్వాడు. చేతిలో కొంగను గదిలోకి విసిరేశాడు. "జల్దీ హలాల్ కరో" అని నవ్వుతూ బయటికెళ్లిపోయాడు.

హుసేను సాహెబ్, కాశింసాహెబు ఇద్దరూ కొంగను హలాల్ చేస్తున్నారు. పటేలు నెమ్మదిగా బయటికొచ్చాడు. పందిట్లో నిల్చున్న రూబేను కనిపించాడు.

"నీవొచ్చి ఎంతసేపయిందిరా రూబేను?" అడిగాడాయన.

"ఇంతకుముందే వచ్చాను అయ్యగారు" అన్నాడు రూబేను.

పటేలు తలూపాడు. "సరే కొష్టం వెనక్కి పద, వస్తున్నా" అన్నాడు. అతడు, రూబేను ఇద్దరూ కలిసి ఎడ్ల కొష్టం వెనుకనున్న సొరపందిరి కిందికి వెళ్లి కూర్చున్నారు.

"ఒరేయ్ రూబేనూ, మనం నెమ్మదిగా మాట్లాడుకోవాలి. ఆ మూకలో ఎవరు విన్నా మన చెవులు మెలేసి భాగాలు తీసుకుంటారు" అన్నాడు పటేలు. ఈ ఛాయల్లో ఎవరూ లేరులెండి. సాయెబయ్యలందరూ సందున ఉన్నారు?" అన్నాడు రూబేను.

"సరే ఇంతకూ ఏమయింది?"

"యానాదిగూడెం వాళ్లతో మాట్లాడివచ్చాను"

"వాళ్లకు, మనకు పాళ్లు పంపకాలు ఎట్లా మాట్లాడావేం?"

"చెరి సగం చొప్పున అయితే వస్తామన్నారు"

(ఇంకా వుంది)

సినిమా కబుర్లు



డా॥ వి.వి. రామారావు

వినోదాన్ని విషాదాన్ని భక్తిని, రక్తిని భావబంధురంగా పండించిన కొసరాజు కేవలం సినిమాలకు పరిమితం కాకుండా గండికోట యుద్ధం మొదలైన చక్కటి కావ్యాలను కూడా రాశారు.

(అక్టోబర్ 27 **కొసరాజు** వర్ధంతి సందర్భంగా)

కొత్త ఒరవడిని సృష్టించారు

'ఏరువాకా సాగారో రన్నో చిన్నన్నా...', 'జయమ్ము నిశ్చయమ్మురా...', 'ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరూ...', 'మాతృత్వంలోనె వుంది ఆడజన్మ సార్థకం...', 'అయ్యయ్యో చేతిలొ డబ్బులు పోయెనే...' 'ముద్దబంతి పూలు పెట్టి, మొగిలి రేకులు జడను చుట్టి...' – ఇలా జీవితంలోని అన్ని పార్శ్వాలను స్పృశించి, సినీ గీతవనంలో వేలాది గీతాలను సృజించి, పండిత పామరులను మెప్పించి తెలుగు నుడికారంతో జానపదాలకు సుగంధాలను అద్ది, తెలుగుపాటకు కొత్త ఒరవడిని సృష్టించారు 'జానపద కవిసార్వభౌముడు', 'కవిరత్న' **కొసరాజు రాఘవయ్య చౌదరి.**

కవితలైనా, బుర్రకథైనా, బుల్లి కథైనా, జానపదగీతమైనా, సంప్రదాయ శ్లోకమైనా... ప్రతి ప్రక్రియనూ పరిపుష్టంచేసి తన ప్రత్యేకతను నిలుపుకున్న కొసరాజు 1905లో బాపట్ల తాలూకా అప్పికట్ల గ్రామంలో సుబ్బయ్య, లక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. వీళ్ళది వ్యవసాయ కుటుంబం. చిన్నతనంలో బడిచదువులు అబ్బలేదు. పొలంమడులే వారి కవితాసరస్వతి గడులయ్యాయి. నాల్గో తరగతి తర్వాత చదువు సాగలేదు. వీధిబడుల్లోనూ, పురాణ ప్రవచనాలు విని శ్రుత పాండిత్యాన్ని సంపాదించారు. బాలభారత రామాయణాదుల అక్షరజ్ఞానంతో అమరకోశాన్ని ఔపోసనపట్టారు.

తన పదిహేనవయేటనే అష్టావధాన, నేత్రావధానాలను నిర్వహించడమే కాకుండా 1920లో నాటి మద్రాసు ముఖ్యమంత్రి 'పానగల్‌రాజా'వారిచే 'బాలకవి' బిరుదును అందుకున్నాడు. అవధానవిద్యలో ఆరితేరిన తిరుపతి వేంకటకవుల్లో ఒకరైన చెళ్ళపిళ్ళవారు కొసరాజు కవిత్వం విని మెచ్చుకుని ఆశీర్వదించారు.

కొసరాజును కవిగా తీర్చిదిద్దింది కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి. 1925–27లో 'రైతు పత్రిక'లో త్రిపురనేనివారి వద్ద పనిచేశారు. 1926లో మునిపల్లెకు చెందిన సీతారామమ్మతో వివాహమైంది. జాగర్లమూడి కుప్పుస్వామి సలహాపై 'కమ్మవారి చరిత్ర'పై పరిశోధనకోసం మద్రాసు వెళ్ళారు. వీరికి సహాయంగా సముద్రాల రాఘవాచార్య వుండేవారు.

జమీన్ రైతు ఉద్యమంలో పాల్గొని తన పాటలతోను, పద్యాలతోనూ ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసిన కొసరాజు 'కడగండ్లు' కావ్యాన్ని రాశారు. ఆ కాలంలోనే మాడభూషి అనంతశయనం అయ్యంగారు 'కవిరత్న' బిరుదుతో సత్కరించారు.

1938లో గూడవల్లి రామబ్రహ్మంగారు 'రైతుబిడ్డ' చిత్రాన్ని నిర్మిస్తూ కొసరాజుకు తొలిసారిగా పాటల రచయితగా అవకాశమిచ్చి ఓ వేషం కూడా వేయించారు. అంతకుపూర్వం చిత్రాలకు మాటలు, పాటలు ఒక్కరే రాసే పద్ధతి వుండేది. ఈ సినిమాతో ఆ పద్ధతి మారింది. తాపీధర్మారావు, గోపీచంద్ మాటలు రాయగా, కొసరాజు, సముద్రాల పాటలు రాశారు. కొసరాజు పాటలు కూడా పాడారు.

రెండు చిత్రాలకు కొన్ని పాటలు రాశారుగానీ తర్వాత అవకాశాలు రాక గుంటూరెళ్ళి వ్యవసాయం చేసుకోసాగారు. అది సరిగా సాగక ఇన్సురెన్సు ఏజెంటయ్యారు. తర్వాత తోడల్లుడు ఆలపాటి అంకినీడుతో కలిసి పొన్నూరులో ప్రైవేటు బస్సులు నడిపారు. 1952లో బస్ రూట్ పర్మిట్‌కోసం మద్రాసు వెళ్ళిన కొసరాజుకు మాటల రచయిత డి.వి.నరసరాజు తటస్థపడి, దర్శకనిర్మాత కె.వి.రెడ్డిగారి వద్దకు తీసికెళ్ళి పరిచయం చేశారు. వ్యంగ్య ధోరణిలో కొన్ని పాటలు రాయాల్సిందిగా కోరగానే 'నందామయా గరుడ నందామయ...', "శివశివమూర్తివి గణనాథా...', 'పట్నమెళ్ళగలవా...' అనే మూడు పాటలు రాసిచ్చి, గుంటూరు తిరిగొచ్చారు. ఆ తర్వాత ఏడాదికి సినిమా విడుదలై పాటలు హిట్టయ్యాయి. 'ఎవరీ కొసరాజు?' అని సినిమావాళ్ళు వాకబు చేయడం మొదలెట్టారు.

1954లో చల్లపల్లి రాజా తమ 'రాజు–పేద' చిత్రంకోసం పాటలు రాయించాలని పిలిపించారు. 'జేబులో బొమ్మ...', 'కళ్ళు తెరిచి కనరా...' పాటలు రాసిచ్చారు. ఇక్కడో విచిత్రం జరిగింది. కొసరాజు 'కల్లాకపటం కానివాడా/ లోకం పోకడ తెలియనివాడా...', 'కళ్ళు తెరిచి చూడరో రన్నో చిన్నన్నా/ సత్యమేదో తెలియునురో రన్నో చిన్నన్నో...' అంటూ పల్లవి వినిపించగా మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. రాజేశ్వరరావుకు నచ్చక నిరాకరించారు. 'రాజు–పేద' పాటలు కూడా ప్రజాదరణ పొందటంతో సారథి ఫిల్మ్స్ అధినేత రామకృష్ణప్రసాద్, దర్శకులు తాపీ చాణక్య తమ చిత్రం 'రోజులు మారాయి'కోసం ఏడు పాటలు రాయించుకున్నారు.

రాజేశ్వరరావు నిరాకరించిన పల్లవిని 'ఏరువాకా సాగారో రన్నో చిన్నన్నా'తో మేళవించి వినిపించారు. తాపీ చాణక్య విని నవధాన్యాలు, ములుగర్ర, వరదగుడి పదాలు ఎవరికీ తెలియవు.. తీసేయండని చెప్పారట. పల్లెపదాలు రైతన్నలకు తెలిసిన పదాలే ఇవని ఒప్పించారు. 'పొలాలమ్ముకుని పోయేవారు' అంటూ అధిక్షేపంగా అభ్యుదయభావాలతో రాసిన ఈ పాటకు ట్యూన్‌ను మెరుగుపరచి మాస్టర్ వేణు జిక్కీతో పాడించగా వహీదా రహమాన్ నటించారు. ఏరువాక పాట ఇటు జిక్కీకి, అటు వహీదాకు పేరు తెచ్చింది. అంతేకాదు కొసరాజుగారి జీవన గమనాన్నే మార్చివేసింది. సినిమావారికి కొసరాజు మోస్ట్ వాంటెడ్ పొయెట్ అయ్యారు. సన్నివేశాలు కల్పించి కొసరాజు కలానికి విశ్రాంతినివ్వక ఎన్నో వైవిధ్యభరిత గీతాలు

రాయించుకోవడం మొదలెట్టారు. రోజులు మారాయి శతదినోత్సవం జరుపుకున్న సందర్భంలో కొసరాజును ప్రత్యేకంగా సత్కరించారు.

కొసరాజు 1955 నుండి 1987 వరకు వేల పాటలు రాశారు. వారి గీతాల్లో రైతులు సేదదీర్చుకున్నారు. పామరులు చైతన్య వంతులయ్యారు. ప్రతి గీతంలో హాస్యాన్ని, వ్యంగ్యాన్ని మేళవించి సూటిగా సున్నితంగా హితవు చెప్పేవిధంగా మలచి సినీగేయ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. కాదేదీ కవితకనర్హం అన్నట్లుగా చెట్టు, గట్టు, పుట్ట, అట్టు, సిగరెట్టు, పండుగలు, పేకాటలు, తాగుళ్ళు, ఇల్లరికపుటల్లుళ్ళు మొదలైన ఎన్నో వస్తువులపై పాటలు రాశారు. అభ్యుదయవాది కొసరాజు సినిమా పాటల్లో కూడా సందర్భం వస్తే సామ్యవాద దృక్పథాన్ని లోకంతీరును, పల్లెజీవన చిత్రణాన్ని సమగ్రంగా చిత్రించారు.

'గాఢాంధకారమలముకున్న భీతి చెందకు/ నిరాశలోన జీవితాన్ని కుంగదీయకు..' పాట యువతకు స్ఫూర్తి. 'సరిగంచు చీరగట్టి బొమ్మంచు రైక తొడిగి..' పాటలో 'మింగ మెతుకు లేదాయె మీసాలకు సెంటాయె, ఇంట్లో ఈగల మోత బయట పల్లకీ మోత' వంటి సామెతలతో చక్కటి పాటలు రాశారు. ఉన్నవారు, లేనివారి మధ్య అంతరం తొలగిపోవాలన్న భావంతో 'కలవారి స్వార్థం నిరుపేద దుఃఖం ఏనాటికైనా మారేనా?' అని ప్రశ్నించారు. సామ్యవాద, విప్లవ భావాల కొసరాజు కలం అగ్నిశిఖలా ప్రజ్వరిల్లినట్లే శృంగారగీతాల్లో వెన్నెలను వర్షించింది. 'తోడికోడళ్ళు' చిత్రానికి దుక్కిపాటి, ఆదుర్తి సుబ్బారావులు 'రోజులు మారాయి' లెవెల్లో మంచి పాటను, రైతుజంట నేపథ్యంగా, ముగ్ధశృంగారంగా వుండేలా రాయాలని చెప్పినపుడు 'ఆడుతు పాడుతు పనిచేస్తుంటే - అలుపూ సొలుపేమున్నది/ ఇద్దరమొకటై చేయి కలిపితె - ఎదురేమున్నది...' అంటూ అలవోకగా పల్లవినిచ్చారు.

పొలంలో నారుమళ్ళలో నాట్లేస్తూ హీరోహీరోయిన్లు పాడు కునే సన్నివేశమిది. రైతులు నాట్లు ఎలా వేస్తారో అన్న విషయానికి ప్రాధాన్యం ఇవ్వక జానపద నాయికానాయకుల చాటు మాటు సరససల్లాపాలు ఎలా వుంటాయో ఇందులో సహజంగా చూపించారు. హాసం, విలాసం, శృంగారం, కరుణరసాలన్నీ జానపదాల జిలుగుల్లో తేనెలా జాలువారాయి. మహాగజీవులవట్ల కారుణ్యభావంతో 'వినరా వినరా నరుడా/ తెలుసుకొనర పామరుడ..' పాటను గోమాత స్వగతంగా రాశారు. 'చెంగుచెంగున గంతులు వేయండి..' పాట ఇందుకు మరో ఉదాహరణ.

నిరుపేదలకు గంజి దొరికితే సకలైశ్వ ర్యాలూ వున్నట్లే. ఆ గంజి కూడా దొరక్క ఆకలితో అలమటిం చేవారు 'మా మొగాన మరణమైన రాయలేదు..' అని దేవుడిని ప్రశ్నిస్తూ పాడుకున్నట్లు 'మనోరమ' చిత్రంకోసం కరుణరసాత్మక గీతాన్ని రాయగా హిందీగాయకుడు మహమూద్ పాడిన పాటే 'గతిలేని వాణ్ణి గుడ్డివాణ్ణి బాబయ్యా..'

రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, చలం, అల్లురామలింగయ్య, రాజబాబు లాంటి హాస్యనటులకు కొసరాజు రాక ఏరువాకే అయింది. కులగోత్రాలు పాట 'అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనె...' పాట సూపర్ డూపర్ హిట్. మాధవపెద్ది, పిఠాపురంలు తమ సంగీతవిభావరిలో ఈ పాట పాడందే ప్రేక్షకులు వదిలిపెట్టేవారు కారు. ఆస్తి హరించిపోతున్నా, స్పృహ లేకుండా కొంపను కొల్లేట్లో ముంచే పేకాట రాయుళ్ళ మనస్తత్వానికి ప్రతీక ఈ గీతం. 'భలే ఛాన్సులే.. ఇల్లరికంలో వున్న మజా...', 'సరదా సరదా సిగరెట్టూ...', 'ముత్యాలూ వస్తావా, అడిగిందీ ఇస్తావా...', 'మంగమ్మా, నువ్వు ఉతుకుతుంటె అందం...' ఇలా కొసరాజుగారి కలం హాస్యగీతాలను కురిపించింది. 'మంగమ్మా... నువ్వు ఉతుకుతుంటె...' పాట విని గుంటూరులో రజకులంతా సమ్మె చేశారట. ఈ అంశం కోర్టువరకు వెళ్ళాక కొసరాజుగారే వెళ్ళి రచయిత బాధ్యతలు వివరించి 'చదివినోడికన్న ఓరన్న మడేలన్న మిన్న...' అని తాను రాసిన మరో గీతాన్ని తెల్పగా రజకసంఘం శాంతించిందట.

'గౌరమ్మా, నీ మొగుడెవరమ్మా...' పాటలాంటిదే మరొకటి 'మంచి మనసులు' చిత్రంకోసం 'మావా మావా మావా/ ఏమె ఏమె భామా' అంటూ ఆదుర్తి రాయించిన పాట మహదేవన్‌గారిని మామను చేసింది. ప్రేక్షకుల నీరాజనాలందుకుంది. మగవాళ్ళు, ఆడవాళ్ళు పరస్పరం కవ్వించుకునే గీతం 'వాలువాలు చూపుల్తో గాలమేసి లాగిలాగి ప్రేమలోన దించుతారు మీరుగాదా...' అన్న పంక్తులు, ఆ తర్వాత తెలుగునాట ప్రేమోక్తుల య్యాయి. ఘంటసాల, జమునారాణి పాడిన ఈ పాటలో సంగీతం కూడా బాగా స్కోర్‌చేసింది. ఆ తర్వాత కొసరాజు, మహదేవన్ కాంబినేషన్లో 'తకతక తాళం కొట్టు మామా...' మొదలైన పాటలు ఉదాహరణలు. 'దులపర బుల్లోడా, దుమ్ము దులపర బుల్లోడ' అని భానుమతి పాడుకునేవరకు రాశారు.



అభ్యుదయ భావాలతో, సామ్యవాద దృక్పథంతో సమాజంలోని అవినీతిని స్కాన్‌చేస్తూ అధిక్షేపగీతాలుగా పాటలు రచించిన కొసరాజు పౌరాణిక చిత్రాల్లో సైతం రసోచిత గీతాల్ని రచించారు. లవకుశలో సముద్రాలగారు రాయాల్సిన పాటను రాసి 'భళే' అనిపించుకున్నారు. కానీ కొసరాజుకు తృప్తి కలగలేదు. ఏమైనా సరే జనాలకు చేరి వారి మనసులో నాటుకునేలా మాటలు రాయాలన్నది వారి అభిమతం. అందుకు తగ్గట్టుగానే శ్రీరాముడు నిర్దాక్షిణ్యంగా నిండుగర్భవతి అయిన సీతను అడవిలో వదిలిపెట్టరమ్మని లక్ష్మణుడితో తెలిపే సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్ పాటను రాయమనిచెప్పి 'మీ ప్రతిభంతా చూపాలి. ఆడవాళ్ళు అయ్యో పాపమని కంటతడిపెట్టేట్లు వుండాలి సాహిత్యం' అని కోరారు దర్శకుడు సి.పుల్లయ్య.

వినోదాన్ని, విషాదాన్ని, భక్తిని, రక్తిని భావబంధురంగా పండించారు కొసరాజు. కేవలం సినిమాలకు పరిమితం కాకుండా సాహితీపరంగా 'కొండవీటి వైభవం' (ఖండకావ్యం), 'గండికోటయుద్ధం' (ద్విపదకావ్యం) 'కొసరాజు విసుర్లు', సిన్మా డైరెక్టర్ మొదలైన పుస్తకాలను రచించారు. 1984లో రఘుపతి వెంకయ్య అవార్డును, 1985లో కళాప్రపూర్ణ బిరుదును సొంతంచేసుకున్నారు.

1935-37ల మధ్య ఎన్నికల ప్రచారానికి గీతాలు రాసిన కొసరాజు, చివరిసారిగా సురేష్ ప్రొడక్షన్స్‌వారి 'గురుబ్రహ్మ' చిత్రానికి 1986 అక్టోబర్ 27వ తేదీన 'వినరా ఆంధ్రకుమారా...' అనే బుర్రకథను రాశారు. అదేరోజు రాత్రి శాశ్వతంగా కన్ను మూశారు. వారి సాహిత్యంపై డా॥ నల్లేరి ఎం.ఫిల్. చేశారు. ఇంకా విస్తృత పరిశోధన జరగాల్సివుంది. సామెతలు, పలుకుబళ్ళు, తెలుగు నుడికారంతో నవరసభరితంగా గేయసాహిత్యాన్ని పండించిన రైతుబిడ్డ కొసరాజు సినీ సంగీతాకాశంలో జానపద వెన్నెల కురిపించిన పున్నమినెలరాజు.

✤

కవల కోడిపిల్లలు ఏవి?





ఎక్కడి నుంచి వచ్చానో....



నేస్తాలూ...నేనర్రా బాతుపిల్లని. ఇంతకీ నేను ఏ గుంటలోంచి వచ్చానో చెప్పకోండి చూద్దాం.



ఆకు స్థానం ఏది?

చిన్నారులూ.... పైన ఒక ఆకు విడిగా వుందికదా. ఇంతకీ దాని స్థానం ఎక్కడనుకుంటున్నారు? ఏడు చోట్ల ఖాళీ వుందిమరి. ఎక్కడైతే సరిగ్గా సరిపోతుందో మీరే కనిపెట్టాలి.



మేం చెప్పిన రంగులద్దితే అదురుద్ది

1. బ్రౌన్ 2.బ్లాక్ 3.రెడ్ 4.గ్రీన్.



గుర్రం మీదనుంచి పడిందెవరు?

నక్కను చేరాలంటే..



దుప్పి ఫొటో ఏదో



మిస్సయిన అక్షరం ఏదబ్బా...

ఈ పాపాయిల పేర్లలో మొదటి అక్షరం మిస్సయింది. అదేంటో కనిపెట్టండే.

జవాబులు

కవల కోడిపిల్లలు ఏవి?
రెండు-నాలుగు.

ఎక్కడినుంచి వచ్చానో...
నాలుగవ గుంట నుంచే

ఆకు స్థానం ఏది?
6వ నెంబరు దగ్గర వుండాలి.

గుర్రం మీదనుంచి పడిందెవరు?
13వ నెంబరు పిల్లాడు పడిపోయాడు. వాడి కుడికాలికి బూటు వుండదు.

దుప్పి ఫొటో ఏదో
7వ నెంబరు ఫొటో

మిస్సయిన అక్షరం ఏది?
Ann, Carol, Betty.

ప్రవీణ్‌కుమార్.ఆర్

'ఇంకా పెట్టె రాలేదని కంగారుపడ్డాను. హమ్మయ్య.. అయితే ఇక మొదటి ఆట మొదలెట్టొచ్చు...'

'బాక్సులు భద్రంగా తిరిగొస్తే... అంతేచాలు'

'బాక్సాఫీసు దగ్గర బోల్తాకొట్టింది...'

'ఇదేం సినిమారా బాబూ, రీళ్లకు రీళ్లు సాగుతోంది...'

పల్లెటూళ్లలోని టూరింగ్ టాకీసుల్లో, పట్టణాల్లోని డిటిఎస్ థియేటర్లలో తరుచూ వినిపించే మాటలివి. సినిమా మధ్యలో మాటలు లేదా సినిమా ఆగిపోతే వేసే కేకలు, ఈలలకు అంతుండదు. వీటన్నింటికీ కాలం చెల్లనుంది. అంతర్జాతీయ సినిమారంగంలో చోటుచేసుకున్న డిజిటల్ విప్లవం భారత్‌లోనూ ప్రవేశించింది. వందేళ్ల చలనచిత్ర చరిత్ర మూకీ నుండి టాకీకి మలుపు తిరగడమే ముఖ్యమైన పరిణామం అనుకుంటే, ఆ తర్వాత వచ్చిన సినిమాల్లో ప్లేబ్యాక్, కలర్, డబ్బింగ్ లాంటి ఒక్కో ప్రత్యేకతను సంతరించుకుంటూ సినిమా వినోదాన్నందించే ప్రధాన సాధనంగా మారింది. మానవజీవితాన్ని పెనవేసుకుపోయింది. టెక్నాలజీలో వస్తున్న మార్పులూ సినిమాను ప్రభావితం చేస్తూ వచ్చాయి. కంప్యూటర్ల వినియోగం పెరగడంతో సినిమా సరికొత్త మెరుగులు దిద్దుకుంది. సౌండ్ మిక్సింగ్, ఎడిటింగ్, స్పెషల్ ఎఫెక్టుల వంటివన్నీ ఇప్పుడు కంప్యూటర్లపైనే చేస్తున్నారు. ఆలంఅరాతో మొదలైన భారతీయ సినిమా ప్రస్థానం అనేక దశలను దాటి ఇప్పుడు డిజిటల్ యుగంలోకి ప్రవేశించింది. తాజాగా కేరళ అంతటా విడుదలైన మళయాళీ సినిమా 'మూణ్ణామత్తోరల్' (మూడోవ్యక్తి) పూర్తిగా డిజిటల్ ఫార్మాట్‌లో విడుదలైన తొలి భారతీయ చిత్రంగా రికార్డులకెక్కింది.

రీళ్లు లేని సినిమా...

సినిమా అనగానే మన కళ్ళముందు కదిలేవి ఫిల్మ్ రీళ్ళు. గత శతాబ్దకాలం వరకు సినిమా రంగం ఎన్ని మార్పులకు గురవుతూ వచ్చినా, ఫిల్మ్‌రీల్ నిర్వహించే పాత్రలో ఎటువంటి మార్పూ చోటుచేసుకోలేదు. డిజిటల్ టెక్నాలజీ అభివృద్ధితో ఈ రీళ్ళసినిమాకు కాలం చెల్లినట్లయ్యింది. ఇక అంతా డిజిటల్... డిజిటల్... డిజిటల్. ఇప్పటివరకూ వినియోగంలో వున్న ఈ రీళ్ళు గతకాలపు అనుభవాలుగా మ్యూజియంలో భద్రత పరచుకొని భవిష్యత్తరాలకు 'గత సినిమా వైభ వాలను' వివరించేం దుకు జ్ఞాపకా లుగా... మిగులుతా యంటే అతిశయోక్తి కాదు. నేటి సినిమా చిత్రీకరణ మొదలు, ప్రదర్శన వరకూ అంతా డిజిటల్‌మయమైంది.

ఇప్పటివరకు ఒక సినిమా తీయాలంటే 20వేల అడుగులకు మించిన ఫిల్మ్ అవసరమయ్యేది. ఆ ఫిల్మ్‌ను డెవలప్ చేయడానికి రసాయనాలు వాడడం, ఫిల్మ్‌ను భద్రపరచడానికి, ఒకచోటనుండి మరోచోటికి తరలించడానికి డబ్బాలను, రీళ్ళను వాడడం తప్పనిసరి. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఫిల్మ్ పాడైపోదన్న గ్యారంటీ లేదు. గతకాలపు మరపురాని కొన్ని సినిమాలను భద్రపరచినప్పటికీ ఫిల్మ్ పాడైపోతోందని, భక్తప్రహ్లాద తదితర సినిమాల రీళ్లు అలభ్యం కావడం, ఉన్నవి కూడా జీర్ణావస్థకు చేరాయన్నది ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్న ఆందోళన. అయితే వీటన్నింటికీ పరిష్కారం చూపుతోంది డిజిటల్ సినిమా. డిజిటల్ టెక్నాలజీ ఆధారంగా తీయబడే సినిమాలను భద్రపరచడం ఎంతో సులువైనది. నాణ్యత దృష్ట్యా, ప్రమాణాలరీత్యా కూడా ఎక్కువకాలం మన్నికగా వుంటాయి. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో సినిమాలు తీయడానికి ఉపయోగపడడంతో ఎక్కువమంది నిర్మాతలు ఇటువైపు దృష్టి సారిస్తున్నారు. డిజిటల్ సినిమాలో దృశ్యం కూడా మంచి క్వాలిటీతో కనబడుతుంది. ఒక రేంజ్‌లో 35 ట్రిలియన్ రంగులు వుంటాయంటే దృశ్యనాణ్యత ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఒక సినిమాను నిర్మించడానికి లక్షలాది రూపాయలను వెచ్చిస్తున్న నిర్మాత ఫిల్మ్ ప్రింటింగ్, పంపిణీలకు కూడా ఎక్కువ మొత్తంలో ఖర్చు పెట్టాల్సి వస్తోంది. సాధారణంగా ఒక ప్రింట్‌కు 60వేల వరకూ ప్రస్తుతం ఖర్చుచేస్తున్నారు. ఈ మొత్తాన్ని డిజిటల్ సినిమా గణనీయంగా తగ్గించేస్తుంది. డిజిటల్ టెక్నాలజీతో దీని ఖర్చు మూడువేలకు మించదంటే ఆశ్చర్యమేస్తోంది కదూ. సాధారణ ఫిల్మ్‌రీళ్లతో హీరోల ఇమేజ్ కోసం వెంపర్లాడి వందలాది ప్రింట్లతో సినిమా విడుదల చేస్తున్న నిర్మాతకు కొన్నిసార్లు నష్టాలే మిగులుతున్నాయి. ఇటీవల ఒక నిర్మాత తన సినిమాను 400కు పైగా ప్రింట్‌లతో రాష్ట్రమంతా ఒకేసారి విడుదల చేస్తానని ప్రకటించడం, సినిమా విడుదల రోజుకు అన్ని ప్రింట్‌లు వేయించలేక, అన్ని సెంటర్లలోనూ విడుదల చేయలేకపోవడం, దాన్ని అవమానంగా భావించి



హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మీకు గుర్తుండే ఉంటుంది. ఈ రంగంలో వున్న పోటీ కూడా దీనికి ఆజ్యంపోస్తోంది. పరిశ్రమ వర్గాల అంచనా ప్రకారం, ఓ చిన్న సినిమాకు కనీసం 100 ప్రింట్లు, మధ్య, భారీ తరహా చిత్రాలకైతే 250 నుంచి 500 ప్రింట్లు అవసరమవుతాయి. దీన్నిబట్టి డిజిటల్ ప్రింటింగ్‌ను ఫిల్మ్ ప్రింటింగ్‌తో పోల్చితే డిజిటల్ ప్రింట్ నామమాత్రపు రేటుకే లభ్యమవుతుంది. కంప్యూటర్ ఫైళ్ళలాగే వాటిని డివిడి-ర్యామ్‌పై రాయవచ్చు. బ్రాడ్‌బాండ్ కేబుల్ ద్వారా ఒకచోటు నుంచి మరో చోటుకు పంపించవచ్చు. ఇక దీన్ని రాష్ట్రంలో, దేశంలో ఏ మారుమూల ప్రాంతంలోని థియేటర్‌నుండయినా శాటిలైట్ సాయంతో ప్రదర్శించవచ్చు. ఫిల్మ్ రీళ్ళు రాలేదని సినిమా ప్రదర్శన ఆగిపోవడం, అభిమానుల వీరంగాలు వంటివి వుండనేవుండవు. సినిమా ప్రదర్శనలో కూడా తదనుగుణమైన మార్పులు చోటుచేసుకున్నాయి. థియేటర్ ఎగ్జిబిట్ రూమ్‌లో పెద్దపెద్ద ప్రొజెక్టర్ల అవసరం లేకుండా సినిమాను ప్రదర్శించవచ్చు. దీనికి కావాల్సిందల్లా ఒక డిజిటల్ ప్రొజెక్టర్, సర్వర్, మోనిటర్, కీబోర్డుతోపాటు థియేటర్‌పైన ఒక డిష్ యాంటెనా వుంటే చాలు. శాటిలైట్ నుండి సినిమాను ముందుగానే సర్వర్‌లోకి డౌన్‌లోడ్ చేసుకొని, ఇక ప్రదర్శించడమే తరువాయి. సినిమా థియేటర్‌లకు కూడా ఈ విధానం లాభదాయకమే. ఒక సినిమాకు ప్రజాదరణ బాగా లభిస్తుందనుకుంటే, నిమిషాల్లో మరో తెరపై ఆ సినిమా ప్రదర్శనకు ఏర్పాట్లు చేసుకొనే అవకాశముంది.

డిజిటల్ సినిమా అంటే...

సినిమా రంగంలో పంపిణీ, ప్రదర్శనలకు సరికొత్త నిర్వచనం ఈ డిజిటల్ సినిమా. నిజానికి డిజిటల్ సినిమా ప్రక్రియకు, సినిమా తయారీకి ఎటువంటి సంబంధం లేదు. అది డిస్ట్రిబ్యూషన్‌ను సులభతరం చేసేందుకు ఉద్దేశించబడిందే. ఎక్కువ కాపీలు తీయడానికి అయ్యే ఖర్చు, వాటిని థియేటర్లకు చేరవేయడానికి పడే శ్రమ, పాతబడిపోవడం వంటి సమస్యలకు పరిష్కారమే డిజిటల్ సినిమా. 3-4 గంటల సినిమా డౌన్‌లోడ్ కావడానికి 6-8 గంటల సమయం పడుతుంది. ఫలితంగా పల్లెలు కూడా ఫస్ట్‌డే ఫస్ట్ షోగా సినిమాలను పొందవచ్చు. ఈ విధమైన ప్రొజెక్షన్ సదుపాయాలను సమకూర్చాలంటే సగటున ఒక్కో థియేటర్‌కు పదిహేను లక్షల వరకు వ్యయమవుతుందని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థలు ఇప్పుడు ఈ టెక్నాలజీని అందించేందుకు ముందు కొస్తున్నాయి. హాంకాంగ్ కేంద్రంగా జి.డి.సి. టెక్నాలజీ సంస్థ పనిచేస్తుండగా, మనదేశంలో యుఎఫ్ఒ (యునైటెడ్ ఫిల్మ్ ఆర్గనైజర్స్- ముంబయి), విన్‌వర్ప్ మల్టీమీడియా లిమిటెడ్ (బెంగుళూరు) వంటి సంస్థలు కూడా ఈ టెక్నాలజీని అందిస్తున్నాయి.

రాష్ట్ర రాజధానిలో...

గతవారం హైదరాబాద్‌లోని రెండు సినిమా థియేటర్లలో డిజిటల్ టెక్నాలజీతో నిర్మితమైన సినిమాల ప్రివ్యూ షోలను నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, పత్రికా విలేకర్ల సమక్షంలో ప్రదర్శించారు. సుదర్శన్ థియేటర్‌లో ప్రదర్శించిన 'యాకిన్' హిందీ చిత్రం, క్వాలిటీ పరంగానూ, శబ్దపరంగానూ ప్రేక్షకులను ఆకట్టు కునే విధంగా వుంది. మనదేశంలో ప్రప్రథ మంగా ఢిల్లీకి దగ్గరలో గల ఘజియాబాద్ లోని 'వేవ్ మల్టీప్లెక్స్ థియేటర్'లో 'తేరానామ్' అనే సినిమాను ట్రయల్‌గా ప్రదర్శించారు.

ఉప యోగాలు

✿ ప్రింట్ వ్యయం ఆదా అవుతుంది. మామూలుగా ఒక ప్రింట్ బయటకు రావడానికి సుమారు అరవై

'డిజిటల్' బాటన కేరళ

కేరళ సినీ పరిశ్రమ 'మాలీవుడ్' తన ప్రత్యేకతను మరోమారు నిరూపించుకుంది. మళయాల భాషలో తీసిన ఓ చిత్రం పూర్తి స్థాయి డిజిటల్ ఫార్మాట్‌లో విడుదలైన తొలిభారతీయ సినిమాగా నిలిచింది. ప్రముఖ దర్శకుడు వి.కె.ప్రకాశ్ అన్నీ తానై నిర్మించిన 'మూణ్ణామత్తోరల్' సినిమా అక్టోబర్‌లో విడుదలై చరిత్ర సృష్టించింది.

జయరాం, వినీత్, జ్యోతిర్మయి నటించిన 'మూణ్ణామత్తోరల్' ఒక హర్రర్ సినిమా. కేరళ వ్యాప్తంగా 80 సినిమా థియేటర్లలో శాటిలైట్ ద్వారా ఇది విడుదలైంది. పథనమిట్ట, కొట్టాయం, ఇడుక్కి, త్రిస్సూర్ జిల్లాల్లోని చిన్న పట్టణాల్లో ఉన్న 45 'క్లాస్-బి మరియు క్లాస్ -సి థియేటర్లలోనూ విడుదల కావడం గమనార్హం. ఈ థియేటర్లన్నిటా సినిమా విడుదలకు ముందే డిజిటల్ ప్రొజెక్టర్లు, స్క్రీనింగ్ పరికరాలను అమర్చారు. డిజిటల్ సినిమా స్క్రీనింగ్‌ను జూలై 28న కేరళ ముఖ్యమంత్రి అత్యుతానందన్ లాంఛనంగా ప్రారంభించారు.

డిజిటల్ సినిమా ఖర్చుతో కూడుకున్నదే అయినా, పైరసీని అరికట్టేందుకే ఈ విధానాన్ని చేపట్టినట్లు ప్రకాశ్ చెబుతున్నారు. మరింత సునిశిత డిజిటల్ కెమెరాలను వాడటం ద్వారా ప్రారంభం నుంచే ఖర్చు పెరుగుతుందని ఆయన అంటున్నారు. అయితే దాని ఉపయోగాలనూ ఆయన వివరించారు. 'ఇక్కడ ఫిల్మ్ రోల్ వృథా అయ్యే సమస్య ఉండదు. బొమ్మలను కాపాడుకోవడానికి ఫిల్మ్ అవసరం అంతకన్నా లేదు. పిక్చర్ నాణ్యత బ్రహ్మాండం. పైగా డిజిటల్ టెక్నాలజీలో స్పెషల్ ఎఫెక్టులు వాడటం చాలా సులభం' అని ప్రకాశ్ చెప్పారు. 'డిజిటల్ సినిమాలో ప్రింట్ల సమస్య రాదు. డిస్ట్రిబ్యూటర్లు ఎంతమందైనా ఎన్ని సెంటర్లలో అయినా ఏకకాలంలో సినిమాను రిలీజ్ చేయవచ్చు. కాబట్టే ప్రపంచమంతా ఇప్పుడు ఆ దారిలో నడుస్తోంది' అని డిస్ట్రిబ్యూటర్స్ ఎమిల్ అండ్ ఎరిక్ ఫిల్మ్స్ జనరల్ మేనేజర్ విభురాజ్ చెప్పారు. మూణ్ణామత్తోరల్ సినిమాతో ఇప్పుడు కేరళలో అనేక చిత్రాలు డిజిటల్ రూపంలో నిర్మితమవుతున్నాయి. పృథ్వీరాజ్ హీరోగా నటించిన 'ఒరువమ్', మమ్ముట్టి సినిమా 'ఒరె కాదల్', దిలీప్ కథానాయకుడిగా నటించిన 'చక్కెరముత్తు' ఇప్పుడు డిజిటల్ ఫార్మాట్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.





వేలు ఖర్చు వుతుంది. అదే డిజిటల్ ప్రింట్‌కు రెండు వేల ఏడు వందలు మాత్రమే ఖర్చవుతుంది.

✿ ఆఖరి నిమిషంలో అదనపు ప్రింట్ల కోసం ఆత్రుతపడాల్సిన పని వుండదు.

✿ ఒక థియేటర్‌లో లేదా వంద థియేటర్లలోనైనా ఓ చిత్రాన్ని ప్రదర్శించడానికి అయ్యే వ్యయం ఇకమీదట దాదాపు ఒక వంతే. ఈ విధమైన పంపిణీ వ్యవస్థ ద్వారా డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఇకపై ప్రపంచ వ్యాప్తంగా ఒకరోజు తమ సినిమాలు విడుదల చేయడానికి వీలవుతుంది.

✿ థియేటర్ల యాజమాన్యాలు మెగా ప్లెక్స్‌లలో వేర్వేరు స్క్రీన్‌లకు వేర్వేరు ప్రింట్‌లు తీసుకోవాల్సిన అవసరం లేకుండా ఒకసారి డౌన్‌లోడ్ చేసుకున్న డిజిటల్ చిత్రాన్నే అన్ని స్క్రీన్‌లపై ప్రదర్శించవచ్చు.

✿ ప్రేక్షకులకు సాధారణ ఫిల్మ్‌లలో వుండే అరుగుదల కారణంగా వచ్చే గీతలు, మసకబారిన చిత్రాలు చూడాల్సిన అవసరం వుండదు. ఎన్ని రోజులైనా, ప్రతి ప్రదర్శనా మొదటి రోజు ప్రదర్శన వలెనే కనిపిస్తుంటుంది. ఒక రేంజ్‌లో 3500 కోట్ల రంగులతో దృశ్య నాణ్యత మరింత స్పష్టంగా కనబడు తుంది.

✿ సినిమా నిర్మాణం, పంపిణీ, ప్రదర్శన రంగాలను ఇదెంతగానో ప్రభావితం చేయనుంది. రవాణా తదితర అంశాలో ఇప్పటిలా డిస్ట్రిబ్యూషన్ కంపెనీల హడావుడి వుండదు.

✿ సిబ్బంది సంఖ్య బాగా తగ్గిపోవడమేగాక,



విద్యుత్ వినిమయం కూడా గతంతో పోలిస్తే 25% వరకు తగ్గుతుంది.

✿ బాక్సాఫీస్ కలెక్షన్లకు గొడ్డలిపెట్టుగా వుండే పైరసీ, లీకేజ్‌లను అరికట్టవచ్చు. ప్రేక్షకులకు,



ప్రదర్శకులకు ఖర్చు తక్కువవుతుంది.

నష్టాలు

✿ సినిమా రంగం డిజిటలైజ్ కావడానికి థియేటర్ యాజమాన్యాలు అధిక మొత్తాలను వెచ్చించాల్సివుంది.

✿ ప్రదర్శనకు అవసరమైన టెక్నాలజీని (సినిమా ప్లేయర్, సర్వర్స్, క్యూబాండ్ రిసీవర్, డిజిటల్ ప్రొజెక్టర్ లాంటివి) సమకూర్చుకోడానికి సుమారు 15 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇంత పెద్ద మొత్తాన్ని భరిం చేందుకు చిన్నచిన్న థియేటర్ యాజమాన్యాలు సిద్ధంగా లేవు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో 1200 చిన్నాచితకా థియేటర్లు మూతపడ్డాయన్న విషయం గమనార్హం.

హాలీవుడ్ అవసరాలకోసం...

డిజిటల్ సినిమా అనేది హాలీవుడ్ అవసరాలకోసం రూపుదిద్దుకున్నది. అమెరికాలాంటి దేశాల్లో ఒక్కో సినిమా 3000కు పైబడి ప్రింట్లతో విడుదలవుతుంటాయి. ఒక్కో ప్రింట్‌కు రెండువేల డాలర్లు వెచ్చిస్తున్నారు. ఈ లెక్కన 60లక్షల డాలర్లు కేవలం అమెరికాలో సినిమా విడుదలకు నిర్మాతలు ఖర్చుచేస్తున్న మొత్తం. ఇంత మొత్తాన్ని డిస్నీ, ట్వంటీయత్ సెంచరీ ఫాక్స్ వంటి గుత్త సంస్థలు భరించ గలిగినా, అత్యధికులకు అది అశనిపాతమే. ఫలితంగానే డిజిటల్ టెక్నాలజీ తయారైంది. ప్రారంభ పెట్టుబడి ఎక్కువగా ఉన్నా, అది నిర్మాతలు, ఎగ్జిబిటర్ల కన్నా, థియేటర్ యజమానులపైనే ఎక్కువగా ఉంటుండటంతో ఈ ప్రయోగం పట్ల సహజంగా నిర్మాణ సంస్థలు ఆసక్తి కనబరిచాయి. 'స్టార్‌వార్స్-2'తో హాలీ వుడ్‌లో మొదలైన డిజిటల్ ప్రభంజనం వేగంగా దేశీయ చిత్రపరిశ్రమలకు విస్తరించింది. 'ప్రపంచంలోని అన్ని దేశాలకూ డిజిటల్ సినిమా అందుబాటు లోకి రావాలంటే ఇంకా పదిహేనేళ్లు పడుతుంది' అంటున్నారు ట్వంటీయత్ ఫాక్స్ ఎగ్జిక్యూటివ్ జూలియన్ లెవిన్.

✤





ఆరోగ్యంపై ఒత్తిడి ప్రభావం

డాక్టర్ సి హరిహర్,
కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, ఇమేజ్ హాస్పిటల్, హైదరాబాద్.

కేవలం వ్యాధి లేని స్థితి మాత్రమే కాక, మనసు కూడా సంతోషంగా ఉండే స్థితినే ఆరోగ్యం అంటారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించింది. అంటే శరీరంతోపాటు మనసు కూడా ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటేనే అది పరిపూర్ణమైన ఆరోగ్యం అన్నమాట.

శరీరంలో ఏ భాగానికైనా దెబ్బతగిలినట్లయితే లేదా ఏదైనా జబ్బుచేస్తే మనసుకు బాధ కలుగుతుంది. అదే దీర్ఘకాల రోగమైతే మనసు నిస్పృహ, డిప్రెషన్లకు లోనవుతుంది. మంచి వాసన సోకినపుడు, రుచికరమైన భోజనం తిన్నపుడు లేదా మెత్తటి సోఫాలో కూర్చోవడం లాంటి సుఖసౌఖ్యాలను చవిచూసినపుడు శరీరానికి, మనసుకు ఉల్లాసం, ఉత్సాహం కలుగుతాయి. మనసులోని భావాలు అంటే ఆనందం, దుఃఖం, ఒత్తిడి శరీరంపై ప్రభావాలు చూపుతాయి.

'A Sound mind in a sound body' (ఎ సౌండ్ మైండ్ ఇన్ ఎ సౌండ్ బాడీ) అంటారు. అంటే శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే మనసు కూడా ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండాలన్నమాట. కష్టాలు, బాధలు, ఒత్తిళ్ళు, ఆందోళనలు శారీరక రోగాలకు దారితీయవచ్చు.

ఒత్తిడి అంటే...

మన ప్రాణానికి, ఆత్మాభిమానానికి, ఉద్యోగానికి, ఆర్థిక స్థోమతకు లేదా మనకు సన్నిహితులైన వారికి ప్రమాదవశాత్తూ తీరని నష్టం ఎదురైనట్లయితే అప్పుడు మనం పడే బాధాకర స్థితిని ఒత్తిడి అంటారు. ఒత్తిడి ఆందోళనకు దారితీస్తుంది. ఒత్తిడి మరీ ఎక్కువైనప్పుడు మనిషి రెండు విధాలుగా ప్రవర్తిస్తాడు. వీటినే **Fight or flee** (ఫైట్ ఆర్ ఫ్లీ) అంటారు. ఫైట్ అంటే ఎదురైన సమస్యను ధైర్యంగా ఎదుర్కోవడం. ఫ్లీ అంటే సమస్య నుంచి దూరంగా జరగడం లేదా పారిపోవడం. ఒత్తిడి రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి **Acute** (అక్యూట్), రెండవది **Chronic** (క్రానిక్).

అక్యూట్ స్ట్రెస్ అంటే అనుకోకుండా అకస్మాత్తుగా కలిగిన ఒత్తిడి. ఉదాహరణకు రైలు ప్రమాదంలో ఇరుక్కుపోవడం, ముఖ్యమైన పరీక్షలో ఫెయిల్ అవ్వడం, సన్నిహితులు అకస్మాత్తుగా చనిపోవడం, అపార ఆస్తి నష్టం కలగడం. ఇలాంటి ఒత్తిడి వల్ల ఒక్కోసారి కొంతమందికి గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటివి రావచ్చు. కొంతమందికి మతి భ్రమించవచ్చు. కొన్ని సందర్భాల్లో విపరీతమైన నిరాశకులోనై ఆత్మహత్యకు పాల్పడవచ్చు.

క్రానిక్ స్ట్రెస్ అంటే దీర్ఘకాలంగా ఉండే ఒత్తిడి. దీని వల్ల కలిగే వ్యాధులు అనేకం. వీటిలో ముఖ్యమైనది రక్తపోటు. ఉబ్బసం, గ్యాస్ట్రబుల్, వాంతులు, విరేచనాలు, ఎసిడిటి, కడుపులో అల్సర్, సోరియాసిస్, ఎగ్జిమా వంటి చర్మ వ్యాధులు, మధుమేహం, తలనొప్పులు, కీళ్లనొప్పులు, నడుంనొప్పి, గుండెనొప్పి వస్తాయి. ఇవే కాక కొంతమందికి ఆకలి లేకపోవడం, నిద్ర పట్టకపోవడం, లైంగికసమస్యలు, మద్యానికి బానిసవ్వడం, ఆందోళన, కుటుంబకలహాలు, మతిభ్రమించడం లాంటి మానసిక రుగ్మతలు కలుగుతాయి.

ఒత్తిడి చిన్న పిల్లల్లోనూ, పెద్దవాళ్లలోనూ వేరుగా ఉంటుంది. ముభావంగా ఉండడం, తరచుగా ఎడ్వడం, మొండివైఖరి, నిద్రలో పక్క తడపడం, పీడకలలు వచ్చి కేకలు వేయడం, బడి ఎగ్గొట్టడం, తలనొప్పి, ఉబ్బసం మొదలైన లక్షణాలు పిల్లల్లో కనిపిస్తాయి.

ఒత్తిడితో శరీరంలోని హార్మోనుల్లో సమతుల్యం లోపిస్తుందని శాస్త్రవేత్తలు కనుక్కున్నారు. ముఖ్యంగా అడ్రినలిన్, నోరెపైన్ఫ్రైన్, గ్లూకోకార్టికో స్టెరాయిడ్స్ శరీరంలో ఎక్కువ అవుతాయి. వీటివల్ల శరీరంలోని అవయవాలు దెబ్బతింటాయి. ఈ స్టెరాయిడ్లు నాడీ మండలంలోని కణాల్లో గ్లాటమేట్, కాల్షియంను అతిగా చేర్చి యాంటాక్సిడెంట్ ఎంజైమ్‌ను తగ్గించి ఆ కణాలను ఆక్సిడేషన్ ప్రక్రియ ద్వారా దెబ్బతీస్తాయి. దీంతో జీవన పరిమాణం తగ్గుతుంది. అందువల్ల మనసును, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఒత్తిడి కలిగినపుడు ధైర్యంగా ఎదుర్కోవాలి.





కథ

బి.హరివెంకటరమణ

మారని గోదావరి

బస్సు సిటీ దాటటానికి చాలా సమయమే పట్టింది. నగర శివార్లకి వచ్చేసరికి ట్రాఫిక్ క్రమంగా తగ్గుతూ బస్సు వేగంగా ముందుకు కదులుతోంది. నిశ్శబ్దవాతావరణం కావడాన బస్సు శబ్దం స్పష్టంగా వినిపిస్తోంది. బయట చీకట్లో అక్కడక్కడా వెలుగుతోన్న లైట్లు తప్ప ఇంకేవీ కన్పించటం లేదు. అందరినీ విశ్రాంతి తీసుకోమన్నట్టు డ్రైవరు బస్సులో లైట్లు ఆర్పేశాడు. బ్రతికే భారం డ్రైవర్ మీద వేసి సీటు వెనుక్కు వాల్చుకుని కిటికీలోనుంచి వస్తున్న గాలిని ఆస్వాదిస్తూ కళ్ళు మూసుకున్నాను. వెనుక సీట్లో ఎవరో అరగంటనుండీ పర్సనల్ విషయాలన్నీ పబ్లిక్ గానే మాట్లాడుతున్నారు. ఆ సంభాషణ నా ఆలోచనల్ని డిస్టర్బ్ చేస్తోంది.

నేను ఊరు వెళ్లక దాదాపు ఐదేళ్ళు కావస్తోంది. ఈ ఐదేళ్ళలో సగటు మధ్యతరగతి యువకుడికి ఉండే 'కెరీర్ దాహం' నన్ను ఊరికి దూరం చేసింది. కానీ ఇప్పుడు వెళ్ళక తప్పిందికాదు. అందుకు కారణం సగం సూర్యకాంతం సగం అంజలీదేవి కలగలిసిపోయిన మా అమ్మమ్మ.

ఈసారి ఫోన్లో పరామర్శలకు అమ్మమ్మ పొంగిపోలేదు... "ఏరా.. నే బతికుండగా చూడటానికి రావా..?" అని కన్నీరైంది.

నేను ఐదోతరగతి చదువుతున్న రోజుల్నించీ నాకు గుర్తు. వేసవిసెలవులు ఊరిలో గడిపి ఇంటికి వెళ్లేముందు "మళ్ళీ ఏడాది నువు వచ్చేసరికి నే బతికుంటానో లేదో" అని కన్నీళ్ళెట్టుకునేది. అలా చదువు పూర్తయింది. ఉద్యోగజీవితంలో ఏడేళ్ళు గడిచిపోయాయి. ఇప్పటికీ అమ్మమ్మ అవే మాటలు చెప్తోంది.

బస్సులో సగంమంది నిద్రపోతున్నారో లేక నిద్రపోవడానికి ప్రయత్నిస్తున్నారో అర్థం కావటంలేదు. మొత్తానికి బస్సులో చాలా నిశ్శబ్దంగా ఉంది. సెల్ఫోన్ కవరేజ్ ఏరియా కాదనుకుంటా.. ఫోన్ కూతలు వినపడటంలేదు. కిటికీ లోంచి చందమామ కనిపిస్తున్నాడు. బస్సు వేగంగా వెళ్తున్నా చందమామ మాత్రం ప్రశాంతంగా బస్సుతో పాటే వస్తున్నాడు.

గోదావరి పక్కనే ఉన్న మా ఊరు మరీ పల్లెటూరూ కాదు, మరీ పెద్ద ఊరూ కాదు. ఓ చిన్న సెంటర్. మెయిన్ రోడ్డుకి అటూ ఇటూ పరచుకున్న ఊరు. గోదావరి పక్కనే ఉన్న కాలువ, కాలువ వారగా ఉన్న బస్టాప్, రోడ్డుకి ఇటూ అటూ బడ్డీకొట్లవాళ్ళు, పూలకొట్లు, బట్టల దుకాణాలు, మందుషాపులు, కిళ్ళీబడ్డీలు రోడ్డుని వారగా చేసుకుని పరచుకొని ఉంటాయి. ఊర్లో ఉన్న ఏకైక సినిమాహాలులో రెండు మూడు రోజులకోసారి సినిమా మారిపోతుంటుంది. మరుసటి రోజు మారబోయే సినిమా పోస్టర్ ముందురోజు రాత్రి రోడ్డుమీదే పోస్టర్కి మైదా రాసి హాలువాడు నిచ్చెనెక్కి బోర్డుపై అంటిస్తూవుండేవాడు. అలా నాలుగు ముక్కల పోస్టర్ని పూర్తిగా అతికించేవరకూ చూడటం చిన్నప్పటి పెద్దసరదా. సినిమాహాలుకు కొద్దిగా ఇవతల అమ్మమ్మ, తాతయ్యల ఇల్లు. ఇంటిముందు పెద్దవాకిలి. ఇంటివెనకాల వంటకోసం ఇంకో రెండుగదుల ఇల్లు. దానిని ఆనుకుని కొబ్బరి, అరటి, పనస, సపోటా చెట్లు.. ఆ వెనుకే పచ్చటి పంటచేలు. ప్రతిరోజు సాయంత్రంపూట చేపలకూరో, మాంసంకూరో, వండేది అమ్మమ్మ. కరెంటుకోత ఎక్కువగా ఉండే వేసవికాలపు రోజులవడంవల్ల ఏడింటికే అన్నాలు తినేయమని ఆర్డరేసేది అందరం తిన్నాక తాను తిని తర్వాత మడతమంచం వాల్చుకుని విసనకర్రతో ఉక్కపోతను ఎదుర్కొనేది.

నల్లటి చలువరాతి విగ్రహంలా ఉండే తాతయ్య టైమింగ్ మాకు విచిత్రంగా అనిపించేది. తెల్లారగట్టే పొలం వెళ్లిపోయి ఉదయం పదిన్నరకు భోజనం.. మళ్ళీ సాయంకాలం ఆరున్నరకు భోజనం, ఏడున్నరకల్లా నిద్రకు ఉపక్రమించడం... ఇదే ఆయన దినచర్య. వేసవిలో పగలు పొద్దుపోవటానికి చిరుతిళ్ళుగా జంతికలు, సున్నుండలు లాంటివేవో ఒకటి ఇస్తుండేది అమ్మమ్మ. అవి నిక్కరు జేబులో వేసుకుని చేలగట్లంట పరుగులు తీసేవాళ్ళం. ఊర్లో 'పాలెం'లో ఉంటోన్న జనాలు ఏదో ఒక సమస్యతోనో, అప్పులకోసమో, మధ్యాహ్నంపూట అమ్మమ్మ, తాతయ్యల దగ్గరికి వచ్చేవారు. దీర్ఘమైన మధ్యాహ్నాలు, సాయంకాలాలు వచ్చిన వాళ్ళతో మాట్లాడుతూంటే ఇట్టే పొద్దుగడిచిపోయేది. పడక్కుర్చీలో కూర్చుని తాతయ్య వచ్చిన జనంతో మాట్లాడుతుండేవాడు. ద్వారబంధం వెనుక స్టూలుమీద కూర్చున్న అమ్మమ్మ విసనకర్రతో విసురుకుంటూనే, వచ్చిన జనం చెప్పే కష్టసుఖాలు వినేది.

ఏ ఒక్కరోజూ ఇంటిముందు జనం కనపడని మాటేలేదు. అప్పులకోసం తమ రేషన్కార్డులు తాకట్టు పెట్టేవారు. భార్యాభర్తల గొడవలతో తీర్పుకు వచ్చేవారు ఎక్కువగా కనిపిస్తేండేవారు ఇక పెళ్ళిళ్ళకు పెద్దమనుషులుగా వ్యవహరించమని అడిగేవారి సంఖ్యకు లెక్క ఉండేది కాదు. అదేవిటో గానీ ఎవరికైనా పెళ్ళిచేయాలంటే అమ్మమ్మ, తాతయ్యలకు చాలా ఉత్సాహంగా ఉండేది. తృణమో పణమో ఇచ్చి గుడిలో పెళ్ళిళ్ళు జరిపించి ఆ కొత్తదంపతులకు బట్టలు పెట్టి పంపించేవారు. ఇక ఎరకలోళ్ళు, యానాదోళ్ళు వస్తే బియ్యమో, పప్పులో ఇచ్చేది అమ్మమ్మ. గంటలతరబడి అవతలివాళ్ళు చెప్పుకునే బాధలు వినడానికి వీళ్లకెంత ఓర్పో అనిపించేది.

మా ఊర్లో కూడా చాలా మార్పులు వచ్చాయని విన్నాను. ఇపుడు ఊరు ఎంతగా మారి ఉంటుందో అనే ఉత్సాహం కూడా నాతో కలిసి ప్రయాణిస్తోంది.





దారిపక్క హోటల్ దగ్గర బస్సు ఒక్క మూలుగుతో ఆగింది. బస్సు ఆగడమే తర్వాయి బిలబిలమని దిగిన జనం రోడ్డు అవతలకి, పక్కలకి వెళ్ళారు. ప్రకృతి పిలుపు, టిఫిన్, టీలు కానిచ్చినవారు ఎక్కగా బస్సు మళ్ళీ భయంకరమైన శబ్దంచేస్తూ బయలుదేరింది. అర్ధరాత్రి ఎప్పుడో చల్లగాలికి పట్టిన నిద్ర తెలతెలవారుతుండగా ట్రాఫిక్ అలజడికి వదిలిపోయింది. లగేజ్ సర్దుకుని డ్రైవర్ పక్కన నిలుచున్నాను. కాలువ పక్కన రోడ్డుపై మెల్లగా వెళుతోంది బస్సు. రాత్రి రాక్షసిలా కనిపించిన బస్సు ఇప్పుడు తన అసలు రూపాన్ని దాచేసి అమాయకత్వం ప్రదర్శిస్తున్నట్లుగా ఉంది.

గోదావరిమీంచి వీస్తోన్న గాలి చల్లగా తగులుతుండగా రోడ్డువారగా నడకసాగించాను. చంద్రబాబు హయాంలో జరిగిన రోడ్డు విస్తరణ పుణ్యమా అని బడ్డీకొట్లనేవి లేకుండా తుడిచి పెట్టుకుపోయాయి. తాడి తాతారావు, అన్నాబత్తుల సుబ్బారావుల ఇళ్ళు సగంవరకు పోయాయి. ఐతే తెలివిగా ఇంటిముందు షాపులుగా మార్చిపారేశారు. ఆ ఆనవాలింకా అతుకులలో కనిపిస్తూనే ఉంది. దాదాపు రోడ్డు పక్క ఇళ్ళ ఎదర భాగాలన్నీ షాపులైపోయాయి.

అమ్మమ్మ ఇంటిని గుర్తుపట్టడమే కష్టమైంది. బంగాళాపెంకుటిల్లు లేదు. కొబ్బరిచెట్లూ లేవు. కాళ్లకి బురదయ్యేందుకు నేల లేదు. తాతయ్య చని పోయాక మావయ్యలు ఆస్తిపంపకాలు చేసు కున్నారు. పెద మావయ్య తనకు వచ్చిన వాటాలో పాత ఇల్లు పడగొట్టించి ఇంటిముందు అరడజను షాపులు కట్టించాడు. ఇల్లు బాగా వెనక్కి అంటే పొలాన్ని ఆనుకునేదాక వెళ్లింది. పెంకుటింటి స్థానంలో మూడంతస్తుల మేడ వచ్చింది. పై పోర్షన్లు అద్దెకిచ్చేందుకు కట్టించాడు కాని ఇంకా ఎవరూ దిగనందున ఖాళీగాపడివున్నాయవి. నేలమీదనడిచే శ్రమ లేదు. ఆ చివర్నుంచి ఈ చివరివరకు గచ్చుచేయించేశాడు మావయ్య. మేం చిన్నప్పుడు స్నానాలు చేసే బావిని పూడ్చేశారు. దాని స్థానంలో మూతవేసి ఉన్న మోటారుంది. బావి ఉండటం మోటుతనం అనుకున్నారేమో తెలీదు. ఇంటిముందు మందార మొక్కలు మాయమైపోయాయి. కొబ్బరిచెట్లతో సహా మొత్తం చెట్లన్నీ బిల్డింగ్‌కి అడ్డొచ్చాయని కొట్టించి పారేశారు. అలికిడి లేని క్రోటన్ మొక్కలు కుండీల్లోంచి తొంగి చూస్తున్నాయి.

అందర్నీ పలకరించి యోగక్షేమాలు పూర్తయ్యాక స్నానం, టిఫిన్ కానిచ్చి ఎదరగదిలో ఉన్న అమ్మమ్మ దగ్గర కూర్చున్నాను. ఫ్యాను తిరుగుతున్నా గది కొంచెం వేడిగా ఉన్నట్టు అనిపిస్తోంది. అమ్మమ్మకి ఏలోటూ లేదు. టైమ్ ప్రకారం టిఫిన్, భోజనం, టీలు వస్తున్నాయి. రెండుమూడురోజులకు ఒకసారి ఊర్లో ఉన్న డాక్టరొచ్చి పరీక్షచేసి వెళ్తుంటాడు. అందరి యోగక్షేమాలు పేరుపేరునా అడుగుతోంది. ఎక్కడెక్కడి వాళ్ళనో గుర్తుపెట్టుకుని మరీ వారి క్షేమ సమాచారాలు అడుగుతోంది. నాకు తెలిసిన వివరాలు చెప్తూ ఆమె మాటలు ఓపిగ్గా వింటున్నాను. బయట ఎవరో ఒక పంచె బనీను వేసుకున్న మనిషి గేటు బయటినుంచి మంచినీళ్ళు అడుగుతున్నాడు, మావయ్య పెంచుతున్న నల్లకుక్క భయంకరంగా మొరుగుతోంది. భారీగా ఉన్న పెద్ద నల్లగేటు ఇంటి గొప్పతనాన్ని చూపించేట్టుగా ఉంది. ఇంట్లో ఎవరైనా అటు చూశారో, చూసి ఊరుకున్నారో తెలీదు. ఆ మనిషి వెళ్లిపోయాడు. టీవీ సౌండ్ మాత్రం చాలా పెద్దగా వినిపిస్తోంది.

మరుసటిరోజు ఊరంతా ఒకసారి కలియతిరగాలనిపించి నడుస్తూ బయలుదేరాను. కొన్ని ఇళ్ళు బాగా పాతబడి బీదరికంతో కనిపిస్తున్నాయి. ఇదివరకు రెల్లుగడ్డి, తాటాకులతో ఉన్న ఇళ్ళు ఇపుడు కాస్త మెరుగుపడి పెంకుటిళ్ళు అయ్యాయి. గోడలనిండా ముగ్గులతో అందంగా కనిపిస్తున్నాయి. మరికొన్ని మేడలు ఈమధ్యే కట్టినట్టున్నారు, కొత్తగా కనిపిస్తున్నాయి. పాత ఇళ్ళలా చుట్టుపక్కల స్థలం ఉంచలేదు. మొత్తం స్థలమంతటిలో ఇల్లు కట్టారు. అపరిచితులు గబుక్కున ఇంట్లోకి వెళ్ళకుండా పెద్దగేటు పెట్టించారు. కాని గేటుకు ఒక పక్కనున్న 'రెక్క'లోంచి మాత్రమే మనిషి మసలాలి. కారో, బైకో బయటకు తీసేప్పుడు మాత్రమే గేటు ఆసాంతం తీస్తారల్లే ఉంది. చిన్ననాటి స్నేహితుడు రామంను పలకరించి కొబ్బరిబోండం సేవించడం అయ్యాక "అవునూ, ఇప్పుడు రేషన్‌కార్డులు పెట్టుకొని చిన్న చిన్న చేబదుళ్ళు ఎవరైనా ఇస్తున్నారా?" అనడిగాను కుతూహలంగా.

"నువ్వు సెంటర్లో చూడలేదా? ఎన్నో వడ్డీకొట్లు, చిట్స్ అండ్ ఫైనాన్స్ షాపులూ ఉన్నాయి. రేషన్‌కార్డులు కాదు బంగారం, పొలాలు తాకట్టు పెట్టుకొని మాత్రమే అప్పులిస్తారు. ఇప్పుడు ఊరంతా ఈ చిట్స్ అండ్ ఫైనాన్స్ మొనగాళ్ళే" అన్నాడు వాడు.

"మరి యానాదోళ్ళు, ఎరకలోళ్ళు ఎక్కడా కనపడరేం?"

"మన గ్రామం కాస్త చిన్న సైజు పట్టణం అయిపోయింది. ఆ సంచారజాతులకు ఇప్పుడిక్కడ చోటు లేదు. వాళ్ళకి ఎక్కడ ఆదరణ దొరికితే అక్కడకు పోతారు"

ఆ సమాధానం విన్నాక కరెక్టుగా చెప్పాడనిపించింది. కాసేపు లోకాభిరామాయణం, నగరవిశేషాలు, చదువులు-చట్టుబండలు మాట్లాడుకొని భోజనాలవేళకి ఇంటికి బయలుదేరాను.

రెండ్రోజుల తర్వాత బయలుదేరుతుంటే అమ్మమ్మ ఎప్పట్లాగే కన్నీరైంది. మళ్ళీసారి నువ్వొచ్చేసరికి బతికుంటానో లేదో అంది. ఎక్కిన బస్సు బయలుదేరింది. కిటికీలోంచి చూస్తుంటే పచ్చటి పొలాలు, కొబ్బరి చెట్లూ, రొయ్యల చెరువులూ వేగంగా వెనక్కి వెళ్ళిపోతున్నాయి. పెంకుటిళ్ళు, దుబ్బుగడ్డి ఇళ్ళు, రెండంతస్తుల, మూడంతస్తుల స్లాబ్ ఇళ్ళు వెనక్కు వెళ్ళిపోతున్నాయి. కొత్తగా కట్టిన ఇళ్ళ ముందర ఠీవిగా ఉన్న పెద్దగేట్లు కనబడుతున్నాయి. అవి ఇళ్ళలా లేవు, మనుషులు తమకోసం తాము నిర్మించుకున్న జైళ్ళలా ఉన్నాయి. అమ్మమ్మ ఒంటరితనానికి ఇక పరిష్కారంలేదు. బస్సు స్పీడుగా ముందుకు వెళ్తోంది. గోదావరి గాలి మాత్రం ఉండీ ఉండీ పైరగాలితో కలిసి చల్లగా వీస్తోంది.

✤

ఎందుకంటే...

ఒక మందుబాబును చూసి దగ్గరికెళ్ళాడు ఓ సానుభూతిపరుడు.

''నువ్వు తాగి 'దేన్నో' మర్చిపోవాలనుకుంటున్నావ్ కదూ?'' అనడిగాడు, పర్టిక్యులర్‌గా 'ప్రేయసి'ని అనేస్తే అతను ఎక్కడ విలవిల్లాడుతూ వలవలా ఏడ్చేస్తాడోనని.

"మరిచే ప్రయత్నం నీలాంటి వెర్రోళ్ళు చేస్తారేమో. నేను తాగుతున్నది ఇంతవరకూ మందుకోసం ఎంత ఖర్చుపెట్టిందీ గుర్తొచ్చిచావక. ఎంత డబ్బు వేస్ట్ చేశానో లెఖ్ఖతేలక" విసుక్కున్నాడు మందుబాబు.

- శ్రీ కృష్ణవర ప్రసాద్

అవీ... ఇవీ

జోక్స్ : శ్రీకృష్ణ వరప్రసాద్

టేబుల్
ల్యాంపైతే
ఏంటట?!
నాకిక్కడే
బాగుంది!

వినలేదా?

కట్నం చదువు చదివిస్తున్న తండ్రి కంగారుగా హెచ్చరించాడు కొడుకును "మీ కాలేజిలో ఎవరితోనూ ప్రేమలో పడకురోయ్!"

"పడినా వెంటనే లేస్తాన్లే డాడీ! పడనివాడు కాదు, పడి లేచినవాడే ఘనుడని ఓ సినిమా పాటలో చెప్పారు, నువ్ వినలేదా?" అన్నాడు పుత్రరత్నం.

పోకిరీనైతి

తిని తిరుగుతూ నేను పోకిరీనైతి
చేసిన అప్పుకు బానిసనైతి
పనీపాట లేక సన్యాసినయితి
లోకాన్ని చూశాక పశ్చాత్తాపడితి
చదువుకోవాలనుంది ఎందాకైనా
టేబుల్‌ముందు కూర్చోవాల్సింది టేబుళ్ళు
తుడుసున్నా
కలం పట్టాల్సిన చేత్తో కప్పులు కడుగుతున్నా
చదువురాని మొరటోడని
హేళన చేస్తుండిరి
ఈ పిన్న వయసులో ఇదేం బానిసబతుకు
చిన్నప్పుడె చదువుకుని వుంటె
ఉద్యోగం వచ్చుండేది కాదా?

- ఎం.ఎం. అబ్సాలోము

ఏ పని?

యజమాని: (కోపంతో మండిపడ్తూ) ఏరా పోలిగా! నా మాటంటే లెఖ్ఖ లేదా? నేన్చెప్పిన పని వెంటనే చేయమని నీకెన్నిసార్లు చెప్పాల్రా?

నౌకరు: (వంగి వంగి వినమ్రుడై) ఏ పనయ్యగారూ! నిన్న సెప్పిందా? మున్న సెప్పిందా? అటు మొన్న సెప్పిందా? నేను మరిసేపోయాను గానీ మీరే గుర్తుసేసుకుని మరోమారు సెప్పండి.







ఎక్కడ?

ఆఫీసుకు వెళ్ళేందుకు బస్‌స్టాప్‌వైపు నడుస్తున్నారు ఇద్దరు.
ఒకరు: ఈమధ్య సరిగ్గా నిద్రపట్టటం లేదోయ్!
మరొకరు: ఆఫీస్‌లోనా, ఇంట్లోనా?



అంటే...

భార్య అనుమాన పక్షి కావటంతో భర్త ఎప్పుడూ తగు జాగ్రత్తలోనే వుంటాడు.

ఒకరోజు –

భార్య: మీ ఆఫీస్‌లో ఆడవాళ్ళు ఎందరున్నారేంటి?

భర్త: ఉన్నార్లే ఒకరిద్దరు. కానీ వాళ్ళతో నేనసలు మాట్లాడ్డే మాట్లాడ్ను.

భార్య: (విసురుగా)

మాటలు మానేశారంటే, అంతకుముందు సరసాల్లోకి దిగారన్నమాట. అవి పెరిగిపెరిగి విరసాలైనట్టున్నాయ్! ఇలాంటి స్త్రీలోలుడైన మొగుడు నాకే దొరికాడేంటి దేవుడోయ్!



జంప్.. జంప్.. ఆఫ్టరాల్ పదడుగులు ఎగర్లేవా?!

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్ : 9849130141

హిప్నో కమలాకర్

నా వయసు 16 సంవత్సరాలు. పదో తరగతి చదువుతున్నాను. నేను ఇంటర్ చదువుతున్న ఒక అబ్బాయిని ప్రేమిస్తున్నాను. అతను మా ఇంటికి ఎదురుగా ఉంటాడు. బాగా చదువుతాడు. నాకు కూడా ఏదైనా సబ్జెక్టులో సందేహాలుంటే తీరుస్తాడు. అయితే అతనికి నా ప్రేమను గురించి తెలియజేయలేదు. కానీ అతను ఒప్పుకోకపోతే నేను జీవించలేను. దీనిని ఆకర్షణగా కొట్టిపారేయకుండా నాకు సరైన మార్గనిర్దేశం చేయండి.

- రమ్య, తుని.

ఈ వయసులో ఇటువంటి ఆకర్షణలు సాధారణమే. అయితే నువ్వే దాన్ని ఆకర్షణగా గుర్తించలేక, ఇది ఆకర్షణ కాదు. నిజమైన ప్రేమ అంటున్నావు. సరే, ముందు నీ పదో తరగతి కంప్లీట్ చేయి. అతనితో నీ స్నేహాన్ని కొనసాగించు. మీమధ్య స్నేహం నీకు అతని గురించి అన్ని విషయాలు తెలిసేలా చేస్తుంది. అతని అలవాట్లు, అతని నడవడిక మొదలైన విషయాలు నీకు తెలుస్తాయి. నీకు అన్నీ నచ్చితే అప్పుడు అతనిపై గల ప్రేమను గురించి అతనికి తెలియచేయి. ఒకవేళ అతను ఒప్పుకోని పక్షంలో స్నేహాన్ని వదలవద్దని చెప్పు. ఈలోపు నీకు మైనారిటీ కూడా తీరిపోతుంది. కాబట్టి ఒప్పుకుంటే, ఇద్దరికీ ఇష్టమైతే పెళ్ళి చేసుకుని హాయిగా జీవితం గడుపు. ఒకవేళ అతనికి ఇష్టం లేదని చెప్పినట్లయితే కూడా అతని ఇష్టాన్ని అంగీకరించాలి. అదే నిజమైన ప్రేమంటే. కాబట్టి అన్ని విషయాలూ ఆలోచించి ముందడుగు వేయి.

నేను మా ఇంటి పరిస్థితులు అనుకూలించక చదువును మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. నాకు సంగీతం అంటే చాలా ఇష్టం. నేను చాలా బాగా పాడతానని అందరూ అంటుంటారు. కానీ ఈమధ్య నాకు తెలియకుండానే కోపం వచ్చేస్తోంది. చచ్చిపోవాలనిపిస్తోంది. ఒంటరిగా ఉన్నప్పుడు ఏడుపొస్తుంటుంది.

- మల్లిక, రంగారెడ్డి జిల్లా

చావు దేనికీ పరిష్కారం కాదు. ముందు మీరు డిప్రెషన్‌కు గురవుతున్న పరిస్థితుల గురించి ఆలోచించండి. మీరు ఏయే విషయాల్లో బాధపడుతున్నారో, ఆ బాధలను అధిగమించే మార్గాలేమిటో ఆలోచించండి. మీకు విచారం కలిగించే ఆలోచనలు, విషయాల గురించి ఒక కాగితం మీద రాసుకోండి. వాటిని అధిగమించేదెలా అనేది ఆలోచించండి. ఉదాహరణకు మీరు చదువు మధ్యలో ఆపేశారు. అది మీకు బాధను కలిగిస్తోంది. అలా ఎందుకు చదువు మధ్యలో ఆపేశారో, కారణాలేమిటో మీరు ఆలోచించండి. మీకు ఇంకా చదువుకోవాలనిపిస్తే అందుకు మార్గాలను అన్వేషించండి. ఈ విధంగా మీరు మీకు బాధ కల్గించే అంశాలను జాబితాగా రాసుకుని, వాటిని అధిగమించే అవకాశాలను పరిశీలించండి. ఒంటరిగా ఉండకుండా నలుగురితోనూ హాయిగా ఆనందంగా గడపండి. మీలోని డిప్రెషన్ని పోగొట్టుకునే ప్రయత్నం చేయండి.

నేనెప్పుడూ ఒంటరిగా, టెన్షన్‌పడుతూ ఉంటాను. ఎంతో బాధగా, దుఃఖంగా అనిపిస్తుంటుంది. ప్రతి విషయానికీ ఒత్తిడిగా ఫీలవుతూ తికమకకు గురవుతుంటాను. ఈ సమస్య పోవాలంటే నేనేం చేయాలో కాస్త సలహా ఇవ్వండి.

- రాజేష్, అనంతపురం.

కారణాలేమీ లేకుండానే ఏదో దిగులు, బాధ మిమ్మల్ని పట్టి పీడిస్తోంటే మీరొకసారి సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టును సంప్రదించటం చాలా అవసరం. మీరు ముందుగా మీలోని ఒంటరితనాన్ని దూరం చేసుకోవటానికి ప్రయత్నించండి. ఎక్కువ సమయాన్ని మీరు ఎవరో ఒకరితో గడపండి. స్నేహితులతో షికారు చేయండి. ఇతరులతో మిమ్మల్ని పోల్చుకుని తక్కువ చేసుకోకూడదు. మీకు మీరు 'నేను చాలా ఆనందంగా ఉన్నాను. నాకు ఏ లోటూ లేదు' అని మనసులో రోజూ అనుకోండి. అందరికీ ఏవో సమస్యలు ఉంటాయనే విషయాన్ని గ్రహించండి. మీ చదువు పట్ల శ్రద్ధ వహించండి. ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకుని మీ ఆశయ సాధనకు కృషి చేయండి.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమస్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ శ్రీ హిప్నోకమలాకర్ తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

క్యాంపస్ ఛోట్

తంగెళ్ళపల్లి కనకాచారి



కెరీర్

లేడీస్ హాస్టల్ వద్ద బస్ దిగిన వెంకటేష్ వెంటనే సెల్ తీసి పద్మకు ఫోన్ చేశాడు.

''హలో! వచ్చారా... మీ కోసమే ఎదురుచూస్తున్నా.. రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర నిల్చోండి... వస్తున్నా" అంది నవ్వుతూ పద్మ.

ఐదు నిమిషాల తర్వాత గుడి దగ్గరికొచ్చిన పద్మతో "ఏంట్రా, ఎంతసేపు చూడాలి?" అన్నాడు.

"ఓ ఫైవ్ మినిట్సే కదా... నిరీక్షించలేవా?" అంది.

"సెకను కూడా" అన్నాడు వెంకటేష్ నవ్వుతూ.

ఇద్దరూ నవ్వుకున్నారు.

సాయంత్రం ఆరున్నరైంది. గుడిదగ్గర నెమ్మదిగా ప్రేమ జంటలు చేరుతున్నాయి.

ఎవరిలోకం వారిది, ఏవేవో ముచ్చట్లు.

"ప్రపంచంలో ప్రేమ, ఆకర్షణ లేకుంటే జీవితం ఎంత నిస్సారమో కదా"

"ప్రకృతిలోనే వుంది. అదో వరం"

"స్నేహానికి పరిమితులుంటాయి కానీ ప్రేమ మన సొంతం. రెండు హృదయాల సంగమం. రెండు జీవితాలు ఒకటవడం..."

"అమ్మాయిగారు కెమిస్ట్రీ పాఠాలు చెప్పకుండా ప్రేమపాఠాలు చెబుతున్నారేంటి?"

''అబ్బాయిగారు, ఆంగ్లసాహిత్యం వల్లించకుండా ప్రియురాలి జపం చేస్తున్నారేంటీ?"

"రేపు నీ బర్త్‌డే కదా... లాండ్‌స్కేప్ గార్డెన్‌లో పార్టీ. స్వాతి, భాస్కర్, అరుణ్ వీళ్ళందర్నీ ఇన్వైట్ చేశా"

వాళ్ళు ఎనిమిదిగంటల వరకు ముచ్చట్లు చెప్పుకుని వెనుదిరిగారు.

❂ ❂ ❂

"హ్యాపీ బర్త్‌డే టు యూ" మిత్రులంతా చప్పట్లు కొడ్తూ విష్ చేశారు. ఠాగూర్ ఆడిటోరియం ఎదురుగా ఉన్న లాండ్‌స్కేప్ గార్డెన్‌లో మిత్రులంతా కలిశారు. పచ్చికపై న్యూస్ పేపర్లు పరిచి దానిపై కేక్ పెట్టారు. కేక్ తిన్నాక ఓ స్వీట్ ప్యాకెట్ ఖాళీ చేశారు. వాతావరణం నవ్వులు, కేరింతల్తో నిండింది.

"పుట్టినరోజు పండుగే అందరీకి... మరి పుట్టింది ఎందుకో తెలిసేది కొందరికే" పాట అందుకుంది స్వాతి.

"పుట్టినరోజు జేజేలు చిట్టి పాపాయి..." పాటెత్తుకున్నాడు వెంకటేష్.

"సూపర్..." అరిచాడు భాస్కర్.

"హ్యాపి, హ్యాపి బర్త్‌డేలు మళ్ళీ మళ్ళీ చేసుకోరా, శుభాకాంక్షలందుకోరా మిత్రమా" అంటూ మరో పాట అందుకుంది స్వాతి.

"అబ్బ... పాటలు చాలించండి"

"ఏం, నువ్వు డ్యాన్సు మొదలెడ్తావా?" అన్నాడు వెంకటేష్.

"మొదలెట్టాల్సింది నువ్వు కన్నా" అన్నాడు భాస్కర్.

అంతే నవ్వుల పువ్వులు విరిశాయి.

అరుణ్ పెన్నును స్పీకర్‌లా పద్మ నోటి దగ్గర పెట్టి "మేడం, ఈ శుభసందర్భంలో మీ కామెంట్? మాది టివి7.. చెప్పండి" అన్నాడు.

నవ్వు మేళవించిన సీరియస్‌నెస్ ప్రదర్శిస్తూ "స్నేహం ముఖ్యమే, కానీ కెరీర్ మరవొద్దు" అంది పద్మ.

"అమ్మో తల్లీ, ఈ సందేశం నీ కోసమే" అంది స్వాతి.

''అవును నా కోసమే, నాకు నేనే చెప్పుకుంటున్నాను, నేనేంటో మీకు తెలియాలి కదా"

"నువ్వేంటో మాకు తెలీదా?" అంది వినోద.

"తెల్సు కాబట్టే అబ్బాయిగారు లైన్‌లో పడ్డారు" వెంకటేష్‌ను చూస్తూ అంది స్వాతి.

"అన్నట్లు వెంకటేష్, ఇంగ్లీష్ లిటరేచర్ నేషనల్ సెమినార్ ఉందటగా ఆ వర్క్‌లో బిజీగా వున్నావా?" భాస్కర్ ప్రశ్నించాడు.

"అవును, నేనో పేపర్ ప్రజెంట్ చేయాలి"

"సబ్జెక్టేంటి?" అంది స్వాతి.

"ఠాగూర్, గీతాంజలిపైన"

"గుడ్, మంచిదే ఎన్నుకున్నావ్" అంది పద్మ.

వినోద "వెంకటేషూ మంచివాడే మరి" అనడంతో అంతా నవ్వారు.

"అరే, ప్రతిదీ జోకేనా? గీతాజంలి మనసుకు హత్తుకునేలా వుంటుంది తెల్సా" అంది పద్మ.

"అందులో నిరీక్షణను ఎంత బాగా వర్ణించారో?! గీతాంజలి స్నేహానికి ప్రతీకలా వుంటుంది" అన్నాడు వెంకటేష్.

"వేర్ ది మైండ్ ఈజ్ విదౌట్ ఫియర్ / అండ్ హెడ్ ఈజ్ హెల్డ్ హై... వావ్.. అందులో కవితలన్నీ సూపర్" అంది స్వాతి.

"ఇంగ్లీష్‌లో జాన్‌డన్ మాంఛి రొమాంటిక్ పోయెట్" అన్నాడు వెంకటేష్.

"కాల్పనిక సాహిత్యం కంటే వాస్తవికతను చూపే సాహిత్యం గొప్పది. తెలుగులో విశ్వనాథ, గురజాడ, దేవులపల్లి, గోపిచంద్, చలం, శ్రీశ్రీ, దాశరథి... ఇలా ఎందరో.. వాళ్ళ రచనలు వెలుగు నింపేలా వుంటాయి" అన్నాడు అరుణ్.

"బాబోయ్ బర్త్‌డే ఫంక్షన్ని సాహితీసభ చేస్తున్నారేంటీ?" అరిచింది వినోద.

"సినిమా ప్రోగ్రాం ఏదైనా వుందా పద్మా?" అడిగింది స్వాతి.

"పద్మను అడగొద్దు, రవీంద్రభారతికో, త్యాగరాయగానసభకో పోదాం పదమంటుంది" అన్నాడు అరుణ్.

"నిజమ్, స్వాతి అన్నట్లు సాయంత్రం సినిమాకు చెక్కేద్దాం" అన్నాడు వెంకటేష్.

"పెట్టుబడి మీదే" అంది వినోద.

"తన పద్మ బర్త్‌డే కోసం ఆమాత్రం ఖర్చు పెట్టడా ఏంటీ?" అన్నాడు అరుణ్.

''ఈ గయ్యాళిని జీవితాంతం ఎలా తట్టుకుంటాడో" అంది స్వాతి.

"ఏంటే నేను గయ్యాళినా?" అంటూ స్వాతి వెంటపడింది పద్మ.

పద్మను తప్పించుకుంటూ కాసేపు గ్రౌండ్‌లో పరుగులు తీసింది స్వాతి.

"సరే, ఈ బర్త్‌డే సందర్భంగా చేసిన తీర్మానం ఏంటి సభికులారా?" వినోద అడిగింది.

"స్నేహం, ప్రేమ, సరదా, అల్లరి ఎంతవున్నా కెరీర్ ముఖ్యం. దీన్ని మర్చిపోకూడదు" అన్నాడు వెంకటేష్.

"వామ్మో, ఇద్దర్దీ ఒకే మాట, ఒకే బాటలా ఉందే" అంది స్వాతి.

మిత్రులంతా మరోసారి నవ్వుల్లో మునిగితేలారు.

✤

కొత్త పుస్తకాలు

‘ఎవర్ గ్రీన్

కథానాయకుడి కథ



నాగేశ్వరరావు జీవితచరిత్ర’ ఇదీ పుస్తక టైటిల్. మూడు లైన్లలో, సుదీర్ఘంగా వున్నప్పటికీ ఆ అక్షరాలకిచ్చిన రంగులు, బ్యాక్‌గ్రౌండ్ కలర్ని బట్టి ఎంతో పొందిగ్గా, ఆకర్షణీయంగా వుంది. కారణం కవర్ డిజైన్ చేసింది ఆషామాషీ ఆర్టిస్టు కాదు, జగమెరిగిన కళాకారుడు బాపూగారు మరి. అందునా కృతికర్త ఆయన ప్రియ నేస్తం.

కొన్ని పుస్తకాల్లో విషయం ఏమిటో తెరిచి చదివితే తప్ప అంతుపట్టదు. కానీ దీని సంగతలా కాదు, చూస్తూనే ఎవరిగురించి, ఏం రాశారు అనేది అర్థమైపోతుంది. ఇందులో కొన్ని ఫొటోలతో బాటు బాపూ వేసిన బొమ్మలూ వున్నాయి. ‘ముఖస్తుతి’ అంటూ మొదలెట్టి అక్కినేనితో కలిసి చదువుకున్న రాములు అనే వ్యక్తి ఆయనకు బాగా పేరొచ్చాక రైల్వే స్టేషన్లో కలిసినపుడు మునుపటిలా మాట్లాడతాడా, అసలు తనను గుర్తుపడతాడా అని సందేహిస్తూనే గొంతెత్తి పిలుస్తాడు. అతని భయాలను ఛేదిస్తూ ఎలాంటి డాంబికాలూ లేకుండా చక్కగా మాట్లాడిన అక్కినేనిని చూసి పులకించిపోతాడు చిన్ననాటి మిత్రుడు. అలా ప్రారంభమై నాగేశ్వరరావు చిన్నతనంలో ఎలా వుండేవాడు, ఎలా నటుడయ్యాడు, ‘తెలుగుతల్లి’, ‘సత్యాన్వేషణం’ మొదలైన నాటకాల్లో స్త్రీ పాత్రవేసి మెప్పించడం, చేసిన చమత్కారాలు, మశూచి వచ్చినపుడు ముఖాన మచ్చలు పడితే సగంలో ఆగిన సినిమాలమూలంగా నిర్మాతలు నష్టపోతారని నివారణామార్గంగా యాసిడ్ పోయించుకుని మృత్యుంజయుడైన తీరు, సినీ మాయలు, నిజజీవితంలో విఫలమైన ఆయన ప్రేమకథలు, చివరికి అన్నపూర్ణగారితో పెళ్ళి - ఇలా సమస్త విషయాలనూ సంక్షిప్తంగా రాశారు. మనం ఎన్నో ఇంటర్వ్యూలలో అక్కినేని అభిప్రాయాలెన్నిటినో చదివి వున్నప్పటికీ ఇంకా తెలీని అనేక అంశాలు, సంఘటనలను ఇందులో పొందుపరిచారు. రాసింది ఓ సినీ దిగ్గజం గురించి, రాసినాయన గొప్ప హాస్యరచయిత. కనుక ఆసాంతం ఆసక్తికరంగా చదివించేలా వుందని ప్రత్యేకం చెప్పాల్సిన పనేలేదు.

- వి. నాగరత్న

‘ఎవర్ గ్రీన్
కథానాయకుడి కథ నాగేశ్వరరావు జీవితచరిత్ర’
ముళ్ళపూడి వెంకటరమణ వెల:40, పేజీలు : 97
ప్రతులకు :విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

ఎనగర్ర
జిందం అశోక్
వెల:50/-, పేజీలు:64
ప్రతులకు :
జె. శ్రీలేఖ
12-7-99, శివ నగర్, సిరిసిల్లా,
కరీంనగర్- 505 301

హృదయం ‘గతం’
బద్ది నాగేశ్వరరావు
వెల:15/-
పేజీలు:32
ప్రతులకు :
బద్ది నాగేశ్వరరావు
డోర్ నెం. 13-9-5, గోలీస్ట్రీట్
అనకాపల్లి - 531 001



సుధాస్రవంతి

సాహితీ స్రవంతివారు ప్రచురించిన ఈ సంపుటిలో 29 కవితలు చోటుచేసుకున్నాయి. డా॥ అద్దేపల్లి రామమోహన్‌రావు ఈ సంపుటికి ముందుమాట రాశారు. కవయిత్రిని స్త్రీవాది అనలేంగానీ ఎందరో స్త్రీల సమస్యలను చక్కగా కవిత్వీకరించిన వైనాన్ని అభినందించకుండా ఉండలేం. ఒకచోట ‘అందరికీ ఒకే న్యాయం/ అందించే రోజురాదా?’ అని స్త్రీల జీవితాలపట్ల వకాల్తా తీసుకుని ప్రశ్నించారు. ఆశల పల్లకి అనే దీర్ఘ కవిత బాగుంది. ఉద్యోగ, వ్యక్తిగత జీవితంలోని ఎన్నో సమస్యలు ఇందులో దర్శనమిస్తాయి.

‘సంకటం’ అనే కవితలో ‘సమాజపు సంతలోన /సారథులా మగవాళ్ళు?/ పురుషులకిది పుణ్యభూమా?/ మహిళలకిది మరుభూమా?!” అని ప్రశ్నించారు. ఇందులో మినీ కవితలు కూడ్లా కన్పిస్తాయి. ‘కలం కదలికల కసరత్తుల్లో/ కాలం నిలిచిపోతే కవికి యశస్సు/ హలం కదలికల కసరత్తుల్లో/ కాలం కరిగిపోతే కష్టజీవికి ఉషస్సు’ అని ఎలుగెత్తి నినదించారు. మొత్తానికి ఈ కవితల్లో ముప్పాతిక శాతం స్త్రీల అసమానతల, అఘాయిత్యాల చుట్టూ పరిభ్రమిస్తాయి.

సెల్‌ఫోన్ సొల్లు కబుర్ల గురించిన చురకలు, స్త్రీ విద్య పట్ల సమాజంలో నెలకొన్నస్థితి మొదలైన అంశాలను దృశ్యమానం చేశారు. ‘పరీక్షల్లో పదిసార్లు తప్పినవాణ్ణి పెళ్ళిచూపుల పేరిట తలవంచి కూర్చోమంటే’ అని ప్రశ్నించారో కవితలో. ‘మహోదయం’తో ప్రారంభమై ‘అగ్ని చువ్వ’తో ముగుస్తుందీ కవితా సంపుటి. దేశానికి వన్నె తెచ్చిన మహనీయులపట్ల గౌరవంతో గాంధీజీ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోసులను ప్రస్తుతించారు. సమాజంలో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాల్ని నిర్ద్వంద్వంగా ప్రశ్నించిన రచయిత్రి భవిష్యత్తులో ఈ ప్రయత్నాన్ని కొనసాగిస్తారని ఆశిద్దాం.



డా॥ మంతెన

సుధాస్రవంతి పైడి సత్యవతి, వెల: 25/-, పేజీలు: 78, ప్రతులకు: ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు

రుచి

చంద్రవంకలు

కావలసిన పదార్థాలు

కోడిగుడ్లు	-	ఆరు
ఉల్లిపాయలు	-	పది
పచ్చిమిర్చి	-	ఆరు
చింతపండు	-	అవసరమైనంత
ఎండుకారం	-	ఒక స్పూన్
కర్వేపాకు	-	రెండు మూడు రెబ్బలు
ఉల్లిబొందు	-	ఒక కట్ట
అల్లం వెల్లుల్లి పేస్ట్	-	ఒక చెంచా

కొత్తిమీర, గరం మసాలా, ఉప్పు తగినంత

తయారు చేసే పద్ధతి

కోడి గుడ్లను చిటికెడు ఉప్పు వేసి ఉడకబెట్టాలి. పెచ్చుతీసిన తరువాత చందమామ చిదమకుండా సగభాగాలు (చంద్రవంకలు) చేయాలి. ఇప్పుడు నూనెలో ఉల్లీ, పచ్చిమిర్చీ అల్లంవెల్లుల్లి పేస్ట్, ఉల్లిబొందూ వేసి వేగనివ్వాలి. ఉప్పూకారం కలిపి, చింతపండు పులుసు పోయాలి. మరుగుతున్న పులుసులో చంద్రవంకలు మెల్లగా వదలాలి. ఒక నిమిషం ముందు కొత్తిమీర, కరివేపాకు, గరంమసాలా వేసి కూర దింపాలి.

- రాజా

ఎగ్ జెర్క్

కావలసిన పదార్థాలు

కోడిగుడ్లు	-	నాలుగు
ఉల్లిపాయలు	-	పది
పచ్చిమిర్చి	-	ఐదారు
అల్లం వెల్లుల్లి పేస్ట్	-	ఒక స్పూన్
కర్వేపాకు	-	రెండు రెబ్బలు
మిరియాల పౌడర్	-	చిటికెడు
కొత్తిమీర తరుగు	-	అరకప్పు
ఎండుకారం	-	స్పూన్
గరం మసాలా	-	ఒక స్పూన్

తగినంత ఉప్పు, పసుపు

తయారు చేసే పద్ధతి

కోడిగుడ్ల సొన ఒక స్టీలు గిన్నెలో పోసి చెంచాతో బాగా మిక్స్ చేసి కొద్దిగా మిరియాల పౌడర్ చల్లి ఆవిరి మీద (జున్ను తయారు చేసినట్లు) ఉడికించాలి. ఈలోపు తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లీ తగినంత నూనెలో వేసి దోరగా వేయించాలి. ఉడకబెట్టిన కోడిగుడ్డు సొన మనకు నచ్చిన పద్ధతిలో కట్ చేయాలి. ఆ ముక్కల్ని (జెర్క్) కూడా దోరగా వేగుతున్న ఉల్లి తరుగులో ఒక నిమిషం వేగనివ్వాలి. స్టౌమీద నుండి కూరను దించేముందు ఎండుకారం, గరంమసాలా వేయాలి. చివరన కొత్తిమీర వేసి మూత పెట్టాలి. జెర్క్‌లు తునగకుండా ఉండాలంటే పొడవాటి చెంచాతో కూరను కదపాలి.



ఎలుక పెళ్లి

చూటీ

అబ్బో ఇది చాలా పాత కథ. ఒకప్పుడు జపాన్‌లో ఓ ఎలుక కుటుంబం వుండేది. బాగా కలిగిన కుటుంబం కావడంతో అడుగు తీస్తే పనిమనుషులు. అడుగు వేస్తే పనిమనుషులు. కోరిన తిండి. నచ్చిన బట్ట. దర్జాగా సాగిపోయేది వాటి జీవితం. ఎలుక దంపతులకు ఒక్కటే కూతురు. అందుకేనేమో! గారాబంగా పెంచాయి దాన్ని. చూస్తుండగానే కూతురికి పెళ్లీడొచ్చింది. సంబంధాలు చూడాలనుకున్నాయి ఎలుక దంపతులు. ఈ ప్రపంచంలోకల్లా యోగ్యుడైన అబ్బాయితోనే తమ కుమార్తె పెళ్లి జరిపించాలనుకున్నాయవి.

“అసలు ఈ ప్రపంచం మొత్తంలోకి బలవంతుడు ఎవరు?” అనడిగింది భర్త ఎలుక.

“ఆ... సూర్యుడు. అతడే గొప్ప వీరుడు. అతణ్ణి మించిన యోగ్యుడు ఈ ప్రపంచంలోనే లేడు. ఆకాశంలో అల్లంత ఎత్తులో వుండి... ఈ ప్రపంచానికి వెలుగు ప్రసాదించేది అతనే. అతను లేకపోతే అంతా అంధకారమే” చెప్పింది భార్య ఎలుక చాలా సంతోషంగా.

వెంటనే ఎలుక దంపతులు సూర్యమండలానికి ప్రయాణమై వెళ్లాయి. సూర్యుణ్ణి కలిసి “సూర్యా! మిష్టర్ సూర్యా!! ఈ ప్రపంచం మొత్తంలోకి మీరే గొప్పవారు. మాకు ఒక్కటే అమ్మాయి. ఆమె చాలా అందమైనది. మంచి మనసుకలది. ఆమెను మీరు వివాహమాడతారా?” అనడిగాయి.

సూర్యుడు కాసేపు ఆలోచించి “కానీ...ఈ ప్రపంచం మొత్తంలోకి గొప్పవాణ్ణి నేనుకాదు. మేఘం గొప్పవాడు. ఈ ప్రపంచానికి వెలుగునిచ్చేది నేనే అయినా... మేఘం అడ్డొస్తే... చీకటే. అందుకే అతడే నాకంటే గొప్పవాడు” అన్నాడు.

దాంతో ఎలుక దంపతులు మేఘం దగ్గరకు వెళ్లాయి. “మిష్టర్ మేఘం! నువ్వు ఈ ప్రపంచం మొత్తంలోకి గొప్పవాడివని తెలిసింది. మా అమ్మాయిని పెళ్లాడతావా?” అనడిగాయి.

“ఓ... నాకంటే గొప్పవాడు మరొకడున్నాడు. అతనే వాయువు. నేను ఆకాశాన్ని కప్పేయాలని చూసినప్పుడు వాయువు నోటితో ఒక్కసారి ఉఫ్ఫుమని ఊదాడంటే.... చెదిరిపోతాను” అనేశాడు.

దాంతో ఎలుక దంపతులు వాయువు దగ్గరకెళ్లి “మిష్టర్ గాలి! నువ్వు ప్రపంచం మొత్తంలోకి బలవంతుడివటకదా. మా ఒక్కగానొక్క కుమార్తెను వివాహమాడతావా?” అన్నాయి.

“ఓ... ధన్యవాదాలు. కాకపోతే... నాకంటే గొప్పవారుకూడా ఈ ప్రపంచంలో వున్నారు” అన్నాడు వాయువు కాస్త చిన్నబుచ్చుకుంటూ.

“ఎవరది? చెప్పు” అడిగింది భర్త ఎలుక ఆతృతతో.

“ఇంకెవరు! గోడ. నాకంటే చాలా శక్తిమంతుడు. నేను ఎంత గట్టిగా వీచినా కదలక మెదలక ధైర్యంగా నిలబడతాడు” అన్నాడు.

చివరిగా ఎలుక దంపతులు గోడ దగ్గరకు వెళ్లారు. “మిష్టర్ గోడ! కాదనకుండా మా ఒక్కగానొక్క అమ్మాయిని పెళ్లి చేసుకోండి. మిమ్మల్ని అంతగా ఎందుకు బతిమాలుతున్నామంటే... ఈ ప్రపంచం మొత్తంలోకి గొప్ప వ్యక్తి మీరేనని తేలింది. దయచేసి మా అభ్యర్థనను కాదనకండి. మిమ్మల్ని పెళ్లాడితే మా అమ్మాయి జీవితాంతం సంతోషంగా ఉంటుంది” అన్నాయి.

గోడ నవ్వి “ఓ ఎలుక దంపతులారా! మీరు పొరబడ్డారు. మీ ఎలుకలు కనుక నన్ను కొరికాయంటే చాలు. అంత ధృడంగా వున్న నేను కూడా జల్లెడలా అయిపోతాను. అంతా రంధ్రాలు పడిపోతాయి. ఈ ప్రపంచం మొత్తంలోకి గొప్పవి మీ ఎలుకలే” అన్నాడు.

ఇంక ఎలుక దంపతులు సంతోషం పట్టలేకపోయాయి. “ఓ... ఈ ప్రపంచం మొత్తంలోకి మనమే గొప్పవాళ్లం. సూర్యుడు, మేఘం, వాయువు, గోడ.... ఎవరూ కాదు. మనమే శక్తిమంతులం. అందుకే మన అమ్మాయికి మన పక్కింటి కుర్ర ఎలుక లేదూ... టింకూ. వాడికే ఇచ్చి పెళ్లి చేద్దాం. ఆ ఎలుక కుటుంబం కూడా చాలా మంచిది. ముఖ్యంగా ఆ టింకూ చాలా శక్తిమంతుడని విన్నాను. తన పదునైన పళ్లతో దేన్నైనా క్షణాల్లో కొరికేయగల సమర్థుడట. వారిద్దరికీ ఇష్టమైతే వెంటనే పెళ్లి చేసేద్దాం’’ అనుకున్నాయి.

ఎలుక దంపతుల కుమార్తెకు పొరుగున వుండే టింకూ నచ్చడంతో పెళ్లి జరిగిపోయింది ఘనంగా. అవి సుఖంగా జీవించాయి.